ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



సోమవారం | 08-04- 2024 సంపుటి: 15 , సంచిక:07 , నిజామాబాద్ పేజీలు : 12 , వెల : 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada


# సేవ పేరుతో వారు

## -'మామూలే' అంటున్న వీరు
## -మధ్యలో నలుగుతున్న సామాన్యులు

mee seva easier, faster

ప్రజా కలం ప్రత్యేకం..

**జగిత్యాల ఏప్రిల్ 7 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):**

జిల్లాలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి మండలం లోని, మెట్ పల్లి, కోరుట్ల, జగిత్యాల పట్టణంలో గల మీసేవ సెంటర్ లు నిర్వాహకుల అక్రమ వసూలు దందాగా మారింది. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు అవినీతి అక్రమాలకు వేదికగా మారాయి. ఈ కేంద్రాల్లో అవినీతి జరుగుతుందని తెలిసినా స్థానికంగా ఉండే రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. దీంతో మీ సేవ నిర్వాహకుల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఈనెల 1వ తేదీన 'సేవ పేరుతో దోపిడీ' అనే వార్త కథనం 'ప్రజాకలం దిన పత్రిక'లో ప్రచురితమైంది. ఈ కథనాన్ని చదివిన రెవెన్యూ కార్యాలయంలో ఓ ముఖ్య అధికారి మీసేవ కేంద్రాల్లో అక్రమ వసూలు లేకుంటే వార్తలు రాయరుగా అని సమర్థించారు. కానీ అధికారులు కేంద్రాలను కనీసం ఆకస్మిక తనిఖీ చేయలేదు. నిర్వాహకులు బరితెగించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ అక్రమ దందా బహిరంగంగా యదేచ్ఛగా కొనసాగుతుంది. అడ్డు అదుపు లేకుండా మీ సేవ కేంద్రం నిర్వాహకులు ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయం అయినా ఎంపీడీవో, మున్సిపాలిటీ ల్లో అధికారుల సాక్షిగా అక్రమ వసూళ్లు జరుగుతున్న పట్టించుకునేవారు కరువయ్యారు. మీ సేవలో ఇతర సర్వీసులో కూడా ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే రెట్టింపు ధరను నిర్వాహకులు వసూలు చేస్తున్నారు.


తరువాయి 3వ పేజీలో...




# విభేదాలు వద్దు..
# పార్టీ విజయం ముఖ్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 7(ప్రజాకలం ప్రతినిధి):**

సికింద్రాబాద్, వరంగల్ సీట్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ కీలక నేతలకు సూచించారు. ఆదివారం ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ రెండు పార్లమెంట్ సెగ్మెంట్ అభ్యర్థులు, కీలక నేతలతో రివ్యూ నిర్వహించారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన అభ్యర్థులు నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు. కొత్త, పాత విభేధాలు లేకుండా పనిచేయాలన్నారు. పార్టీ విజయం కోసం నేతలంతా సమన్వయంతో పనిచేయాల్సిందేనని నొక్కి చెప్పారు. రాష్ట్రంలో 14 సీట్లు గెలవాల్సి ఉండగా, ఈ రెండు సెగ్మెంట్‌లు ఆ జాబితాలో ఉండాలన్నారు.

ఎక్కడికక్కడ బూత్ కమిటీలను మండల నుంచి జిల్లా స్థాయి వరకు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి కమిటీలోని కీలక సభ్యులంతా ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసుకొని, ఎన్నికల ప్రచారాన్ని విస్తృతం చేయాలన్నారు. ఇక కంటోన్మెంట్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఆ సెగ్మెంట్ నేతలకు సీఎం సూచించారు. వేర్వేరుగా జరిగిన ఈ మీటింగ్‌లకు సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్, మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో
# బీసీలకు న్యాయం





శామీర్ పేట, ఏప్రిల్ 07 (ప్రజా కలం) : ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీసీలకు న్యాయం జరుగుతోందని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం శామీర్ పేట మండలం తూముకుంట లోని మొగుళ్ళ రామకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు మామిండ్ల శ్రీనివాస్, జిల్లా నాయకుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలోని అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారని, ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలను పంపించి చరిత్ర సృష్టించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని తెలిపారు. దేశ అభివృద్ధికి చిరునామంటే ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. భారతదేశాన్ని మళ్లీ విశ్వ గురువుగా చూపించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. అనంతరం మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గల్లంతవుతారని చెప్పారు. బిజెపి కార్యకర్తల, నాయకుల కృషితో అత్యధిక మెజారిటీతో అఖండ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

నరేంద్ర మోడీ ప్రధాని కాగానే దళిత బిడ్డను, రెండవసారి ఆదివాసి బిడ్డను రాష్ట్రపతి గా ఎన్నుకున్న ఘనత నరేంద్ర మోడీదే అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని మున్నూరు కాపులకు తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం డాక్టర్ లక్ష్మన్ ను, ఈటెల రాజేందర్ ను మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్, కంటోన్మెంట్ వార్డుల కార్పోరేటర్ కొంతం దీపిక, మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, మేడ్చల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ సాయిబాబా, బిజెపి నాయకులు అరుణ దివాకర్ పద్మయ్య మున్నూరు కాపు సంఘం నాయకులు వేల్పుల శ్రీనివాస్ , బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం విలువలను కాపాడాల్సిన
# బాధ్యత జర్నలిస్టులదే

## -టీయూడబ్ల్యూజే ముమ్మాటికీ జర్నలిస్టుల పక్షమే
## -మహబూబ్ నగర్ సమావేశంలో విరాహత్ అలీ



**మహబూబ్‌నగర్ ఏప్రిల్ 6 (ప్రజాకలం ప్రతినిధి):**

జర్నలిస్టుల ముసుగు ధరిం చి, కొన్ని అసాంఘిక శక్తులు చేస్తున్న అరాచకాలతో దిగజారిపోతున్న జర్నలిజం విలువలను పరిరక్షించు కోవాల్సిన బాధ్యతా జర్నలిస్టులపై ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యుజే) రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.విరాహత్ అలీ పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ప్రభుత్వా నికి ప్రజలకు మధ్య తమ కర్తవ్యాన్ని నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. ఆదివారం నాడు మహబూబ్ నగర్ పట్టణంలోని డిసిసిబి ఆడిటోరియంలో జరిగిన జిల్లా టీయుడబ్ల్యుజే సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు దండు దతేంద్ర అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి పేపర్ శ్రీనివాస్ తదితరులు హాజరై ప్రసంగిం చారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడు తూ, గడిచిన పదేళ్ల కాలంలో రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో టీయు డబ్ల్యుజే సభ్యులపై కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకొని కక్ష్యపూరితంగా వ్యవహరించి, అనేక ఇబ్బందులకు గురిచేస్తూ తమ వైపు లొంగదీసుకునే ప్రయత్నాలు చేసినా అవి ఫలించలేదన్నారు. టీయుడబ్ల్యుజే మొదటి నుండి తమ సభ్యులకు సైద్ధాంతిక పరమైన నైతిక విలువలు నేర్పిందని విరాహత్ స్పష్టం చేశారు. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా, కేవలం జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసమే తమ సంఘం పనిచేసిందన్నారు. ఈ సంఘం ఎన్నో ఉద్యమాలు, త్యాగాలు చేసి 65 ఏళ్ల కాలంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలతో కొట్లాడి అనేక పథకాలను సాధించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పై సానుకూలంగా ఉందని, ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయాన్ని వెల్లడించారని ఆయన అన్నారు.

జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు తమ స్థాయిలో ముమ్మరంగా కృషి చేస్తామని విరాహత్ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకునే పరిస్థితి లేదని, ఎన్నికల తర్వాత ప్రధానమైన ఇళ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డులు తదితర సౌకర్యాలపై మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి సానుకూల నిర్ణయం వచ్చేలా యూనియన్ ప్రయత్నం చేస్తుందన్నారు. సమావేశం అనంతరం జిల్లాలో వివిధ పత్రికలు, చానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులు 143 సంఘానికి రాజీనామా చేసి, విరాహత్ సమక్షంలో టీయూడబ్ల్యూజేలో చేరారు. అనంతరం ఇటీవల రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికై, మహబూబ్ నగర్ జిల్లాను పర్యటించిన విరాహత్ అలీని జిల్లా కమిటీ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జెమిని శేఖర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు విజయరాజు, అహ్మద్ పాషా, విద్యా సాగర్ రెడ్డి, వెంకటేష్, మనిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్.. గిగ్ ఉద్యోగత అంటే అర్థం చెప్పు

## : బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి



**హైదరాబాద్, ఏప్రిల్ 7(ప్రజాకలం ప్రతినిధి):**

యువ న్యాయ్ గ్యారెంటీలో పొందుపరిచిన గిగ్ ఉద్యోగత అంటే ఏమిటో సీఎం రేవంత్ రెడ్డి అర్థం చెప్పాలని బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి ప్రశ్నించారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని ఆదర్శంగా తీసుకొని ఇవాళ్టి నుంచి కార్లు, హెలికాప్టర్లు వాడకుండా కాలి నడకనే పరిపాలన సాగించాలని డిమాండ్ చేశారు. రైతులు ఆగం అవుతుంటే, ఉప్పల్ స్టేడియంలో క్రికెట్ చూసుకుంటూ రేవంత్‌రెడ్డి ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ శనివారం తుక్కుగూడలో విడుదల చేసిన మేనిఫెస్టో దిక్కుమాలిన మేనిఫెస్టో అని విమర్శించారు. రాహల్‌గాంధీ ప్రకటించిన ఐదు న్యాయాలు కనవడని ఆత్మల లాంటివేనని అన్నారు. ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఇప్పుడు పంచ్ న్యాయ్‌తో దేశ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధం అవుతున్నారని ఆరోపించారు. రాహుల్‌కు తల, తోక తెలియకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను బొంద పెట్టారని తెలిపారు. వంద రోజుల్లో ఏం చేశారో ప్రజలకు చెప్పి రేవంత్‌రెడ్డి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ సంస్థ దివాలా తీసే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఆరు గ్యారెంటీ లను అమలు చేయనందుకు కాంగ్రెస్ నేతలకంతా సిగ్గుండాలని చురకలంటించారు. కేంద్ర ప్రభుత్వ సాయం లేకుండా రేవంత్‌రెడ్డి ఒక్క ఇల్లు కట్టి చూయించాలని ఆమె సవాల్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలపై రేవంత్ రెడ్డి ఓపెన్ డిబేట్‌కు రావాలని డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలంలో ఆత్మ నిర్భర భారత్‌తో ప్రతి పౌరుడికి మోడీ భద్రత కల్పించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసొచ్చినా హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తే బీజేపీ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.

# రూ.2500 దిక్కులేదు.. లక్ష ఇస్తారట.. రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ సెటైర్స్

**హైదరాబాద్, ఏప్రిల్ 7(ప్రజాకలం ప్రతినిధి):**

అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటి వరకు మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పి ఇవ్వకపోగా తాజాగా తుక్కుగూడ సభలో రాహుల్ గాంధీ రూ.లక్ష ఇస్తారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఓబీసీ మోర్చా డైరీని లక్ష్మణ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తుక్కుగుడ సభలో కాంగ్రెస్ పంచ న్యాయ్ పేరుతో ప్రజలకు పంగనామాలు పెట్టడానికి తెరలేపిందని విమర్శలు చేశారు. సామాజిక న్యాయం గురించి కాంగ్రెస్ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని లక్ష్మణ్ ఎద్దేవాచేశారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. కాంగ్రెస్ లో సామాజిక న్యాయం అంతే ఉంటదని సెటైర్లు వేశారు. అంబేద్కర్ పేరు చెప్పి మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. కుటుంబ పాలనకు, అవినీతి పాలనకు గ్యారంటీ కాంగ్రెస్ అని, బీసీలకు బద్ధ వ్యతిరేకమని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏఐటీయుసి తెలంగాణ స్టేట్ కౌన్సిల్ మీటింగ్

## కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ రెగ్యులరైజేషన్ కొరకై నిర్వహణ

వరంగల్ ఏప్రిల్ 7ప్రజాకలం ప్రతినిది:

ఏఐటియుసి తెలంగాణ స్టేట్ కౌన్సిల్ మీటింగ్ లో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసఫ్ అధ్యక్షతన నిర్వహించారు.. ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు సమీక్షించారు. నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న 17541 మందిని ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘ నాయకుడు నేషనల్ హెల్త్ మిషన్ ఆల్




క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు.వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా గత కార్యక్రమాల రిపోర్టు ఇస్తూ జిల్లాలోని భవన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల పి.ఎఫ్ ఈ.ఎస్.ఐ చెల్లించాలని ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ అందరిని పర్మినెంట్ ఉద్యోగుల గుర్తించాలని ,ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిస్థితి చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఎం. రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ, మిడ్ డే మీల్స్ ఉమెన్స్ ప్రెసిడెంట్ ప్రేమ పావని, ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ కందిక చెన్నకేశవులు , హనుమకొండ జిల్లా ఏఐటియుసి ప్రెసిడెంట్ వేల్పుల సారంగపాణి, హనుమకొండ ప్రధాన కార్యదర్శి జక రాజా గౌడ్ , మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేశపల్లి నవీన్, పాషా తదితరులు పాల్గొన్నారు..

# ఓట్లేసి ఆదరించండి మీ సేవకురాలుగా పనిచేస్తా: పట్నం సునీత




ప్రజాకలం/కుత్బుల్లాపూర్

ఓట్లేసి ఆదరించండి మీ సేవకురాలుగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డివిజన్ జీడిమెట్ల పరిధి టిఎన్ ఆర్ నార్త్ సిటీ అపార్ట్మెంట్స్ లలో బీమా ఫ్రైడ్ రెసిడెన్షియల్ అపార్ట్మెంట్, జర్నలిస్ట్ కాలనీల యందు మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కాలనీ వాసులను కలిసి రాబోయే ఎంపీ ఎలక్షన్లో మల్కాజ్గిరి పార్లమెంట్ నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున చేతి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరింది. ఎలాంటి సమస్యలు ఉన్న అన్నిటినీ పరిష్కరించి ప్రజలందరికీ సేవ చేస్తానని వివరించారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉండి ప్రజలకు ఎంతో సేవ చేసి ప్రజల మన్నను పొంది ఉన్నానని, ఇప్పుడు నన్ను ఎంపీగా గెలిపించిన నా సేవలు మీ అందరికీ అందిస్తానని ఆమె విజ్ఞప్తి చేసింది.

ఈకార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, మల్కాజ్గిరి పార్లమెంటరీ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్యామ్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్, 132 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేక్ శ్రీనివాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు, మెంబర్లు పాల్గొన్నారు.

# క్రోధి నామ సంవత్సర తెలుగు పంచాంగ ఆవిష్కరణ

## అధ్యక్షుడు మంగు రాఘవరావు

**మహేశ్వరం, ఏప్రిల్ 07, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ నగర బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన తెలుగు క్రోధి నామ సంవత్సర పంచాంగం ఉదయం 10 గంటలకు శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వర




స్వామి ఆలయ ప్రాంగణంలో అధ్యక్షుడు మంగు రాఘవరావు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బోరుపట్ల విరాట్ స్వరూప్ నేతృత్వంలో తెలంగాణ శ్రీ వైష్ణవ సేవా సంఘం అధ్యక్షుడు ఆలయ ధర్మకర్తలు చక్రవర్తుల జగన్మోహన్ ఆచార్యుల సమక్షంలో కోశాధికారి రాంబాబు కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్ వేముల రవికుమార్ నందూరి ప్రకాష్, గోగులపాటి శ్రీనివాసరావు, జనగాం ఉమా శంకర్రావు, మంగు వెంకట రామారావు, మంగు కార్తీక్, వేముల కవిత, ఏటూరి భార్గవి, సలహా కమిటీ సభ్యులు కొవ్వూరు సంతోష్ కుమార్ నూతన పంచాంగ ఆవిష్కరణ చేశారు.

# ఆరోగ్యవంతులే నిజమైన ధనవంతులు:తూటే విజయకుమార్


ప్రజాకలం/కుత్బుల్లాపూర్

ఈ విశ్వంలో ఆరోగ్యవంతులే నిజమైన ధనవంతులని హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షుడు తూటే విజయకుమార్ పేర్కొన్నారు. ఆదివారం హెల్పింగ్




హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్టలో ఆరోగ్యం పట్ల అవగాహనా ర్యాలీ నిర్వహించారు. నా ఆరోగ్యం –నా హక్కు అనే అంశం పై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం పని చేస్తుందన్నారు. డాక్టర్ సత్యనారాయణ. ఆరోగ్యాన్ని కాపాడుకుంటే దానిని మించిన ఆస్తి లేదన్నారు. ఈసందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ జాహ్నవిలను సన్మానించారు. ఈకార్యక్రమంలో సామాజిక వేత్త మధుబాబు చికిలే, బుచ్చిబాబు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి గుర్తింపు ఉంటుంది:నర్సారెడ్డి భూపతిరెడ్డి



ప్రజాకలం/కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని స్ప్రింగ్ విల్లా గేటెడ్ కమ్యూనిటి వాసులతో ఆదివారం ఉదయం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాలనీ వాసులను కోరారు.

కాలనీ సభ్యులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో నిజాంపేట్ మేయర్ నీలా గోపాల్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ చీట్లా దివాకర్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాండు తదితరులు పాల్గొన్నారు.

# "తగ్ లైఫ్ స్టైల్" క్లాత్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

ప్రజాకలం/కుత్బుల్లాపూర్



జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూమ్ నగర్ లో మల్లేశం, సాయిల అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు "తగ్ లైఫ్ స్టైల్" క్లాత్ షోరూంను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నిత్యం నూతన డిజైన్లను వినియోగదారులకు అందిస్తూ దినదినాభివృద్ధి చేందాలన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హజ్రత్ అలీ, రషీద్ భాయ్, ఆజం, మెట్ల శ్రీను, అజమ్, నర్సింగ్, బ్రహ్మానంద చారి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




# మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే పార్టీలు కాంగ్రెస్, బీజేపీ లు:ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి




ప్రజాకలం/కుత్బుల్లాపూర్

మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కేఎం.గౌరీష్ అధ్వర్యంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ డివిజన్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడు తూ... అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీళ్లు లేక ఎడారిగా మారిన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధనతో సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వమైతే, తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే తిరిగి తెలంగాణ ప్రాంతాన్ని తమ నీచ రాజకీయాలకై ఎడారిగా మారుస్తుందన్నారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వలసలకు బ్రేక్ పడి తెలంగాణ ప్రజలు ఊర్లలో వ్యవసాయం చేసుకుంటూ సంతోషంగా ఉంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేయక పంట పొలాలు ఎండుతుంటే తిరిగి ప్రజలు వలసల బాటపట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు.

నాడు బలహీన వర్గాలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, బస్తీ దవాఖాన వంటి సంక్షేమ పథకాలను అందించింది BRS పార్టీ అయితే..... ఇటువంటి సంక్షేమ పథకాలు అందించక ప్రజలకు కన్నీళ్లు పెట్టిస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ కొడంగల్ లో ఓడి మల్కాజ్ గిరిలో ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి మనల్ని ఎప్పుడైనా పట్టించుకున్నడా...? మోసం చేసిండు....?మాయమాటలు చెప్పి ముఖ్యమంత్రి అయ్యిండు...? ఈటెల రాజేందర్ కు మన ప్రాంతంతో ఏమీ సంబంధం హుజూరాబాద్ లో చెల్లని పైస ఈడ ఎట్ల చెల్లుతుందన్నారు.

ఇక మన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ విషయానికి వస్తే పదేళ్ల క్రితం కుత్బుల్లాపూర్ అంటే బురదమైన రోడ్లు, మౌలిక వసతులు లేక చిన్న గ్రామంగా ఉండేదని నేడు ఎమ్మెల్యే వివేకన్న వల్ల జిహెచ్ఎంసి పరిధిలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మీరు మే 13న జరిగే ఎన్నికల్లో నాకు భారీ మెజార్టీ అందిస్తే నియోజకవర్గాన్ని రెట్టింపు వేగంతో అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...మన అభ్యర్థి – మన అభివృద్ధి పేరుతో ప్రజల్లో గడపగడపకు తిరుగుతూ నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం నిర్వహించాలన్నారు. పదవుల కోసం రాజకీయాల్లో ఉంటూ ప్రజలను మోసం చేసే నాయకులను కాకుండా పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లాంటి అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించి మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కే యం. గౌరీష్, బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, యాదిరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయం

తుర్కపల్లి(ప్రజాకలం)

ఆలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో గల సూరమాంబ సమేత శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి దేవాలయంలో గల వరండాలో గ్రిల్స్ ఏర్పాటుకు దత్తాయిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బైరు వెంకటేష్ గౌడ్, చైతన్య దంపతులు 50వేల రూపాయల విలువ చేసే గ్రిల్స్ ను గౌడ కులస్తుల సమక్షంలో గుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దైవం స్వామి వారి ఆలయ నిర్మాణంలో భాగంగా దేవాలయం చుట్టూ 50వేల రూపాయల విలువ చేసే గ్రిల్స్ గుడికి అందజేయడం గొప్ప విషయమని గోద కులస్తులతో కలిసి అభినందించారు .ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి గౌడ సంఘం అధ్యక్షులు కొండం నాగరాజుగౌడ్, ఉపాధ్యక్షుడు పాల జమ్మయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎరుకల స్వామి గౌడ్, గౌడ సంఘం సభ్యులు బాల్ శెట్టి గౌడ్, కొండం వెంకటేష్ గౌడ్, పాల నరసింహులు గౌడ్, పాల చంద్రయ్య గౌడ్, కొండం బాలయ్య గౌడ్, పాల సత్తయ్య గౌడ్, పాల రమేష్ గౌడ్, పాల హరీష్ గౌడు, తదితరులు పాల్గొన్నారు



# మునీర్ మజీద్ సదర్ గా బురాన్

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల కేంద్రంలో గల మజీద్ ఏ మునీర్ లో ఆదివారం మజీద్ సదర్ గా బురాన్, అమీనా మజీద్ సదర్ గా గౌస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మజీద్ అభివృద్ధి కోసం ధనవంతు సహాయ సహకారాలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ యాకూబ్ జహంగీర్, గౌస్, గోరేమియా, యూసుఫ్, సలీం, ముస్తఫా ,ఇస్మాయిల్, మహబూబా అలీ, అశ్వక్, షాదుల్లా, తదితరులు పాల్గొన్నారు



# కుమ్మర వృత్తిదారులను ఆదుకోవాలి

తుర్కపల్లి(ప్రజాకలం)

యుగానికి నాంది తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల కుమ్మర్ల సంఘం కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు కుమ్మర్ల కుల వృత్తి పాత్రలు ఉగాది పచ్చడి మట్టి కుండ,కూజా,వాటర్ బాటిల్ ను బహుకరించారు. కుమ్మర్లకు ఉన్న ఫెడరేషన్ ను,కార్పొరేషన్ గా మార్చాలని,కుమ్మర్ల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరుకుంటూ ఆదివారం కుమ్మర్ల కులసంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తులకు, సిల్వర్ వస్తువులకు మార్కెట్లో గిరాకీ పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లో కుమ్మర వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని కుమ్మరుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు. మండల కేంద్రంలో కుల సంఘానికి స్థలం కేటాయించి,భవనం నిర్మించాలని,ప్రతి గ్రాంలో కుండలు కాల్చుకోడానికి ఆధునిక ఆములు సమకూర్చాలని,అన్ని విధాలుగా



కుమ్మర కులాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని కులాలకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని,కుమ్మర్లకు తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జీవిలికపల్లి శ్రీనివాస్, దేవరుప్పుల బాలయ్య,జీవిలికపల్లి ఆంజనేయులు, నాగాయపల్లి శివరాములు, జాగిల్లపురం సత్యనారాయణ, సత్య, కరుణాకర్, దేవరుప్పుల మల్లేష్, కొలనుపాక కొండల్,ఇంద్రపాల కృష్ణ,బాల్ రాజ్, తీగుళ్ల బాలక్రిష్ణ, జీవిలికపల్లి రాజు,మహేష్,రాములు,కనకయ్య, నర్సింహులు, దశరథ, బాలయ్య,రామచంద్రయ్య ఆయా గ్రామాల కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వద్ద పంచాంగం ఆవిష్కరణ

**-విశ్వకర్మ కుటుంబాలకు ఉగాది సరుకులు అందజేసిన మూడు చింతలపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి**

శామీర్ పేట, ఏప్రిల్ 07 (ప్రజా కలం ): మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వద్ద ఆదివారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఉగాది పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విశ్వకర్మ ఐక్య సంఘ అధ్యక్షుడు ఎర్రోజి భిక్షపతి చారి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు భాషపల్లి రమేష్ చారి, మూడు చింతలపల్లి మండల్ డిప్యూటీ తహసిల్దార్ నాగజ్యోతిలు పాల్గొని, దుద్దెడ బ్రహ్మ చారి భువనగిరి సిద్ధాంతి రచించిన పంచాంగం పుస్తకాలను ఆవిష్కరించి అందజేశారు. ఇందులో భాగంగా మూడు చింతలపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి ఉగాది పండుగకు కావలసిన సరుకులను దాదాపు 100 విశ్వకర్మ కుటుంబాలకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని వెంకట సాయి సిరామిక్స్ అధినేత మోటకూరి మధు సుదన్ చారి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విశ్వకర్మ అధ్యక్షుడు బాలకృష్ణ చారి మాట్లాడుతూ...వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద ప్రతి ఆదివారం అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. దీనికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నమని తెలిపారు.క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలనీ ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతోజి బ్రహ్మ చారి, మల్కాజ్ గిరి మండల అధ్యక్షులు బంగారు మల్లేష్ చారి, ప్రధాన కార్యదర్శి శ్రావణ చారి, కోశాధికారి శ్రీనివాస్ చారి, రాష్ట్ర కార్యదర్శి ముచ్చర్ల లక్ష్మణ్ చారి, మాజీ కోళురు సర్పంచ్ వీరేషం చారి, ఎంపీటీసీ నాగరాజు, నాయకులు క్యాతం మధు కృష్ణ,ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి ఆంజనేయులు చారీ, ఆలయ ఉపాధ్యక్షులు విష్ణు చారి, కోశాధికారి వర్నోజు రాములు చారి, మహంకాళి బిక్షపతి చారి, బంగారు వెంకటేష్ చారి, లక్ష్మపూర్ గ్రామ అధ్యక్షుడు సాయి నాథ్ చారి, కేశవరం గ్రామ అధ్యక్షుడు విష్ణు చారి,ఆలయ అర్చకులు బంగారు తిరుమల చారి, జగన్ గూడ పిన్నోజీ శ్రీనివాస్ చారి, మంచోజు సురేందర్ చారి తదితరులు పాల్గొన్నరు.

## బోయ అనిల్ జన్మదిన వేడుకలు.

**-మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 7 ప్రజా కలం.



:సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా బాణం స్టాఫ్ రిపోర్టర్ బోయ అనిల్, జన్మదిన వేడుకలు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, నాయకులు కత్తుల హరికృష్ణ,కత్తుల సురేష్,చిన్నలచ్చి పరమేష్,చుక్క స్వామి,పోతగల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు లబ్దిదారులను ఇబ్బంది పెడితే సహించం..

నంద్యాల : రాష్ట్రంలో పింఛన్లు పంపిణీ గ్రామ వార్డ్ సచివాలయం సిబ్బందితో పింఛన్లు తక్షణమే పంపిణీ చేయాలని సిపిఐ (యం యల్ )లెబరేషన్ పార్టీ నాయకుడు గాలి రవిరాజ్ అన్నారు నంద్యాల జిల్లా లోని వృద్ధులు ఇలా ఇబ్బందులు పడుతున్నారని ఇలా ఇబ్బందులకు గురి చేస్తే సహించమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం గాలి రవిరాజ్ మాట్లాడుతూ ఒకటో తారీకున గ్రామ వాలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేసేవారని అయితే ఎన్నికల కోడ్ ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తారీకు రావాల్సిన పింఛన్లు ఇంత వరకు పంచలేక పోవడం వలన వృద్ధులు వికలాంగులు తీసుకుంటున్న వారు పింఛన్ వస్తూనే కుటుంబాలు గడిచే పరిస్థితి కొంతమందికి ఉందని అందులో ప్రధానంగా వృద్ధులు వికలాంగులు వితంతువులు దాని పై ఆధారపడి జీవిస్తు ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబాలను దృష్టిలో వుంచికొని గ్రామ సచివాలయం ద్వారా పింఛన్లు పంపిణీ చేయాలని అదే విధముగా గ్రామ సచివాలయం దగ్గర టెంట్లు మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసి వికలాంగులు వృద్ధులు ఇబ్బందులు పడకుండా గ్రామ సచివాలయ సిబ్బంది మరియు అధికారులపై ఉందని వెంటనే గ్రామ సచివాలయంలో పింఛన్ల పంపిణీ చేసి వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలను ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు ఉచితాలు.. కాదు ఉపాధి కావాలి వనరులు సమ కూర్చాలి తప్ప అప్పుల అభివృద్ధి కాదని అధికార దాహం కోసం అప్పులు చేసి ఇవ్వడం కాదు అభివృద్ధి చేసి చూపాలి తప్ప అభివృద్ధి అంటే అప్పులు పెంచడం కాదని నికర మిగులను చూపి నైపుణ్యాని పెంచేలా చూపాలన్నారు రైతే రాజు అంటూ రైతు కూలీల పొలాలను బీడులుగా మార్చే స్థాయికి తేవడం కాదని వ్యవసాయానికి పెద్ద పీటలను వేసేలా చర్యలు తీసుకోవాలని వారు హితువు పలికారు.

# పాల్ మాక, ముచ్చింతల్ రోడ్డు పనులు ప్రారంభించాలి

- పాల్ మాక, ముచ్చింతల్ రోడ్డు అడ్డుకోవడానికి కుట్ర
- 2015లో నిధులు మంజూరు అయితే రోడ్డు పనులపై నిర్లక్ష్యం ఎందుకు
- పాల్ మాక, ముచ్చింతల్ రోడ్డు పనుల పట్ల అధికారులు నిర్లక్ష్యం

**-రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు చిలకమర్రి నరసింహ**




శంషాబాద్, ఏప్రిల్ 07, (ప్రజా కలం) పాల్ మాక, ముచ్చింతల్ రోడ్డు పనులు ప్రారంభించాలని రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు చిలకమర్రి నరసింహ అన్నారు. ఈ సందర్భంగా చిలకమర్రి నరసింహ మాట్లాడుతూ పాల్ మాక, ముచ్చింతల్ రోడ్డు కోసం అప్పటి ప్రభుత్వం 2015 సంవత్సరంలో ఒక కోటి 49 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు రోడ్డు పనులు ప్రారంభించకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత ఎండాకాలంలో కూడా ఎక్కడ వాటర్ లేక రైతుల పంట పొలాలు ఎండిపోయి కరెంటు లేక ఎన్నో ఇబ్బందులు పడుతుంటే ఇక్కడ రోడ్డుపైన చెరువు లాగా వాటర్ ఉ ఒడడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కావాలని కొందరు కుట్ర చేస్తున్నారని ఎవరిని నిందించాల్సిన ఉద్దేశం నాకు లేదని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన వారే అడ్డుకుంటున్నారని అన్నారు. పాల్ మాక, ముచ్చింతల్ రోడ్డు పనులు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.




# బిజెపి గెలుపును ఆపలేరు

శామీర్ పేట, ఏప్రిల్ 07 (ప్రజా కలం ) : గుజరాత్ రాష్ట్రాన్ని, భారతదేశాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ దేనని బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం రాత్రి శామీర్ పేట మండలం అంతాయిపల్లి పరిధిలోని ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ లో బిజెపి జిల్లా అధ్యక్షుడు




విక్రం రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం బిజెపి కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల జేజమ్మలు దిగివచ్చి ఎన్ని కుట్రలు పన్నిన బిజెపి గెలుపును ఆపలేరని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల లో బిజెపి కార్యకర్తలు ఎంతో సహనంతో ఉన్నారని, మా జోలికొస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ భరతం పడతామని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి సీఎం పదవి ప్రేమతో రాలేదని, కెసిఆర్ మీద కోపంతో వచ్చిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 60 మంది ఎమ్మెల్యేలు మాతో టచ్ లో ఉన్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంగా ఏర్పడ్డ ప్రభుత్వాన్ని మేము ఏమి చేయమన్నారు. గతంలో గుజరాత్ రాష్ట్రానికి సీఎం గా, ప్రస్తుతం గత పదిహేళ్ళుగా భారతదేశానికి ప్రధానిగా అత్యుత్తమ సేవలను చేస్తూ దేశాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని చెప్పారు. దేశ ప్రధానిగా ప్రజలకు సుస్థిర పాలన అందిస్తున్న నరేంద్ర మోడీ ప్రధానిగా మరోసారి చేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దేశ యువత నరేంద్ర మోడీ వెంటే ఉన్నారని, ఎన్నికల్లో ఎన్నడూ ఓటు వేయని వారి సైతం ఈసారి బయటకు వచ్చి బిజెపి అభ్యర్థులను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు బుద్ధి శ్రీనివాస్, జిల్లా, మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సేవ పేరుతో వారు

మొదటి పేజీ తరువాయి...

అధికారులు మామూలు మత్తులో జోగటం వలనే మీసేవ నిర్వాహకులు ఇంత బరితెగిస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు.

అసలు ధర కంటే రెట్టింపు వసూళ్లు...

మీ సేవా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే రెట్టింపు నగదును బహిరంగంగానే ఎలాంటి జంకు లేకుండా వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ తదితర ధ్రువీకరణ పత్రాలకు ప్రభుత్వ నిబంధన ప్రకారం 45 రూపాయలు వసూలు చేయాల్సి ఉంది. అయితే మీ సేవా కేంద్రంలో ఈ సర్టిఫికెట్లకు ఒక్కోదానికి బహిరంగంగానే వంద రూపాయలు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా మీసేవా కేంద్రంలో ఆధార్ సేవా కేంద్రం ఉంది. ఆధార్ అప్ డేషన్ కోసం నూతన ఆధార్ కార్డు కోసం ఆధార్ లో పేర్లు కరప్షన్ కోసం 150 నుంచి 200 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇలా అన్ని సర్వీసుల మీద రెట్టింపు ధరలను వసూలు చేస్తున్నారు. మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలం లోని మీసేవా కేంద్రలలో 45 రూపాయల సర్వీస్ కు 120 నుంచి 150 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా జిరాక్స్ ల పేరిట మరికొంత నగదును తీసుకుంటున్నారు. ఇదే కాకుండా ఈసీ, లేట్ రిజిస్ట్రేషన్, బర్త్, డెత్ సర్టిఫికెట్, మ్యుటేషన్, రైతుల పొలాలకు సంబంధించిన పలు రకాల సర్వీసులకు రెట్టింపు ధర కంటే ఎక్కువ ధరను వసూలు చేస్తున్నారు. ఈ వసూళ్లు అన్ని బహిరంగంగానే జరుగుతున్నా అధికారులకు మాత్రం కనిపించడం లేదు. సంబంధిత అధికారులు మీసేవా కేంద్రాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.

ఇదంతా 'మామూలే'..

మీసేవ కేంద్రాల అక్రమ వసూలు అధికారుల దృష్టిలో ఇదంతా మామూలేగా అన్నట్లు ఉంది. అందువల్లే అవినీతి జరుగుతున్న వారు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. 'ప్రజాకలం దినపత్రిక' లో వచ్చిన 'సేవ పేరుతో దోపిడీ' వార్త కథనాన్ని చూసిన రెవెన్యూ లోని ఓ ఉన్నతాధికారి అక్రమ వసూలు లేకుంటే విలేకరులు వార్తలు రాయరు కదా అంటూ సమర్ధించారు. అయితే విచారణ నిర్వహించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం మరిచారు. సదరు అధికారి ఈ అక్రమాలపై ఇప్పటికె




జిల్లా అధికారుల కు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

రాజకీయ ఒత్తిళ్ల వల్లే ఆ అధికారులు ముందు అడుగు వేయకపోవడం లేదని తెలిసింది. అంతేకాకుండా రెవెన్యూ శాఖ లోని కొంతమంది మీసేవ కేంద్రాల వద్ద మామూలు తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. మీ సేవ కేంద్రాలు తనిఖీ చేస్తే, మీరు మా దగ్గర మామూలు తీసుకోవడం లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతాయని అధికారులు భయపడుతున్నారు. అని జిల్లా ప్రజలు గుసాగుసలాడుతున్నారు.

కలెక్టర్ మేడం.. మీరైనా అవినీతిని అరికట్టరా..

జిల్లా లోని మీ సేవ కేంద్రాల అక్రమ వసూళ్ల పై కలెక్టర్ మేడం ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న వసూళ్లపై స్థానిక అధికారులు కనీసం పట్టించుకోవటం లేదు. జిల్లాలో మీ సేవ అవినీతి పై దృష్టి సారిస్తే అనేక అవినీతి అక్రమాలు బహిర్గతమవుతాయి. నిరుపేదల నుంచి మీసేవ నిర్వాహకులు అక్రమ వసూళ్లకు కలెక్టర్ మేడం ముక్కుతాడు వేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.




# బెయిల్ వచ్చేనా?.. జైలులోనేనా?

**ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టై తిహాడ్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై న్యాయస్థానం**

**బెయిల్ వచ్చేనా?.. జైలులోనేనా?**

**కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై నేడు కోర్టు తీర్పు..**

**రేపటితో ముగియనున్న జ్యుడీషియల్ కస్టడీ**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టై తిహాడ్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై న్యాయస్థానం సోమవారం తీర్పు వెల్లడించనుంది. ఈడీ గతనెల 15న హైదరాబాద్‌లో కవితను అరెస్టు చేసిన విషయం తెలిసిందే..! 16న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచింది. తొలుత ఏడు రోజులు, రెండోసారి మూడురోజులు.. ఇలా మొత్తం 10 రోజులపాటు ఈడీ ఆమెను కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని విచారించింది. గత నెల 26న తిహాడ్ జైలుకు తరలించింది. తన కుమారుడికి 11వ తరగతి పరీక్షలున్నాయని, తల్లిగా తాను తన కుమారుడి పక్కనే ఉండాల్సిన అవసరం ఉందని, అందుకే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత కోర్టును ఆశ్రయించారు. ఈ నెల 4న కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. వాదనలను విన్న న్యాయమూర్తి కావేరి భవేజా.. సోమవారానికి తీర్పును వాయిదా వేశారు. సాధారణ బెయిల్ పిటిషన్‌పై మాత్రం ఈ నెల 20న వాదనలు వింటామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కవితకు మధ్యంతర బెయిల్ వస్తుందా? లేదా అనే ఉత్కంఠ సర్వాత్రా నెలకొంది. అదేవిధంగా.. కవిత జ్యుడీషియల్ కస్టడీ సైతం మంగళవారంతో ముగియనుంది. ఒకవేళ బెయిల్ దొరకక పోతే.. మంగళవారం కవితను మళ్లీ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ముందు హాజరు పరుస్తారు. మధ్యంతర బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురైతే, సాధారణ బెయిల్ పిటిషన్ విచారణ 20న జరగనుండడంతో.. కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించే అవకాశాలున్నాయని న్యాయ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

సీబీఐ విచారణపై ఎల్లుండి వాదనలు

తిహాడ్ జైలులో ఉన్న కవితను విచారించేందుకు సీబీఐకి రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. దీంతో శనివారం తిహాడ్ జైలులోనే సీబీఐ అధికారులు కవితను విచారించారు. మరోవైపు శనివారమే కవిత తరఫు న్యాయవాది న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సీబీఐ విచారణను రీకాల్ చేయాలని కోరతూ పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ విచారణకు సంబంధించి తమకు ఎటువంటి సమాచారం లేదని, కనీసం ఆ పిటిషన్ కాపీ కూడా ఇవ్వలేదని, అందుకే స్టేటసకో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి న్యాయమూర్తి నిరాకరించారు. పిటిషన్‌పై సీబీఐ తరఫున కూడా వాదనలు విన్న తర్వాతే.. ఏ ఉత్తర్వులైనా ఇస్తామని స్పష్టంచేశారు. కవితను విచారించడానికి ఏ నిబంధనల ప్రకారం పిటిషన్ దాఖలు చేశారో స్పష్టంగా తెలియజేయాలని సీబీఐని ఆదేశించారు.

## ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం విజయవంతం చేయండి.

పాలేరు ఏప్రిల్ 07(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రము లోని ఆదివారం అణగారిన వర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చెందాలని నిత్యం కృషి చేసిన మహనీయుడు అగ్రవర్గాల చెరసాలలో నుండి అన్నగారిన వర్గాలను బయటికి తీసుకొచ్చిన మహాత్ముడు సమాజంలో స్త్రీలకు కూడా సగభాగం కావాలని వారికి చదువు ఉండాలని ప్రత్యేక స్కూల్ ఏర్పాటుచేసిన మహానీయుడు పూలే తన భార్యను అణగారిన వర్గాలకు చదువు చెప్పిన మొదటి పంతులమ్మ సావిత్రిబాయి పూలే అందుకే మహాత్మ జ్యోతిబాపూలే అని గొప్పగా చెప్పుకుంటారు



.బిఆర్ అంబేద్కర్ కి గురువు అయినటువంటి మహాత్మ జ్యోతిబాపూలే కు జయంతి కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దళిత బహుజన నాయకులు కవులు కళాకారులు జర్నలిస్టులు వివిధ కుల సంఘాల నాయకులు వివిధ పార్టీలో ఉన్న రాజకీయ నాయకులు మరియు ముఖ్యంగా బీసీ నాయకులు పాల్గొని పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి జయంతి మహా ఉత్సవాన్ని విజయవంత చేయాలని బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్ పిలుపు ఇవ్వడం జరిగింది.

## లాబర్ది సంపర్క అభియాను సంక్షేమ పథకాలు గురించి ఇంటింటి ప్రచారం

వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 07 / ప్రజా కలం న్యూస్ :

ఆదివారం వనపర్తి పట్టణం లోని టీచర్స్ కాలనీ 26 వార్డులోని విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము ముఖ్యఅతిథిగా పాల్గొని "లాబర్ది సంపర్క అభియాన్"అంటే కేంద్రంలో నుండి నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నరేంద్ర మోడీ యొక్క సంక్షేమ పథకాలు వివరించడం జరిగింది. దానిలో భాగంగా ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ యొక్క పథకాల గురించి తెలపడం జరిగింది నరేంద్ర మోడీ స్టిక్కర్ను ప్రతి ఇంటిపైన అంటించి మరియొక వారు బలపరిచిన నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని




నరేంద్ర మోడీని గెలిపించాలని దేశంలోని మహిళలను రక్షణ కొరకై గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 26 వార్డు టీచర్స్ కాలనీలో కేంద్ర ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన లబ్ధిదారులను కలవడం జరిగింది. అందులో భాగంగా "%ూవీ% సూర్య ఘర్ బిజ్లి యోజన" పథక లబ్ధిదారుడైనటువంటి వనపర్తి మోహన్ రావు గారి ఇంటికి వెళ్లి జరిగింది. వారు 3%ఖఔ% సూటబుల్ పై కప్పు సోలార్ ప్లాంట్ సామర్థ్యం గల పైకప్పును పెట్టడం జరిగింది. దీనికి ఖర్చు మొత్తం 2,17,000 రూపాయలు 40% సబ్సిడీ పోను1,54,000 రూపాయలకు ఖర్చు అయిందని చెప్పారు. 300 యూనిట్ల విద్యుత్ని వాడుకొని మిగతా కరెంటుని ప్రభుత్వానికి అమ్మడం ద్వారా ఆదాయం వస్తుందని. 1%ఖఔ% కి సబ్సిడీ పోను 60 వేల,2%ఖఔ% కి సబ్సిడీ పోను ?1,20,000 , 3%ఖఔ% సబ్సిడీ పోను 1,54,000 దాకా ఖర్చవుతుంది అని ఆయన తెలిపారు. ప్రతి ఇంటిపైన సోలార్ పెట్టుకునేవారు అప్లై చేసుకోవాలని రాబోయే కాలంలో కరెంటు మన ఇంటి దగ్గరే ఉత్పత్తి చేసుకోవాలని సూచించడం జరిగింది కేంద్రం నుండి 18 కుల వృత్తుల వారికి దాదాపు 200 0మంది కుటుంబాలు అప్లై చేసుకోవడం జరిగింది. వీరికి లక్ష రూపాయల నుండి 3 లక్షల వరకు కేవలం మధ్యతరగతి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర రెడ్డి మహిళా మోర్చా నాయకురాలు పద్మమ్మ వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ బసవరాజు పాల్గొన్నారు

## తరాబీ మౌలి సాబ్, ముజీద్ మౌలి సాబ్ లకు ఘనసన్మానం..


### మజీద్ కమిటీ అర్ బువ్వర్యంలో కార్యక్రమం

తల్లాడ ఏప్రిల్ 7 (ప్రజాకలం న్యూస్) :

ముస్లిం సోదరుల పవిత్ర పండుగ అయిన రంజాన్ పర్వదినం నేపథ్యంలో శనివారం రాత్రి తల్లాడ పట్టణంలో ముస్లిం సోదరులు పవిత్రదినం



(జాగర) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సదర్ షేక్. మస్తాన్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తరాబి మౌలి సాబ్, ముజిద్ మౌలిసాబ్ లకు ఘన సన్మానం నిర్వహించారు. తొలుత ముస్లిం సోదరులందరూ ఐక్యతగా ఉండి జాగారం చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తరాబీలు ప్రత్యేక పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నిజాం, యాకూబ్, లాల్మియా, బడేమియా, కాజా, మున్నా, నాగుల్ మీరా, పాషా, అజిత్, నాయర్ సదర్ షేక్ మెహరాజ్, ముస్లిం మత పెద్దలు అక్బర్, జానీ, సలీం, మున్నా, అన్వర్ నాగుల్ మీరా, బాజీ, సైదా, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఖమ్మం నగర కార్పొరేషన్ లో స్థానిక 28 , 29 వ డివిజన్ల ఉమ్మడి మాదిగ సంఘం

# నూతన కమిటీ ఎన్నిక



ఖమ్మం ఏప్రిల్ 07(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం టౌన్ ఆదివారం స్థానిక ప్రకాష్ నగర్ నందు ఎన్నో సంవత్సరాల ఆనవాయితీగా వస్తున్న మాదిగ సంఘం నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల వెంకన్న ఖమ్మం నగర సీనియర్ మాదిగ సంఘం సభ్యులు కొల్లి విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన కులం గా మూడో స్థానంలో ఉన్నటువంటి మాదిగ లు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న సంఘం విషయం వచ్చిన తరుణంలో అందరూ ఒకటే మాట మీద నిలబడుతూ సంఘం కట్టుబాటుకి పనిచేస్తూ ఏకతాటి మీదకు రావటం చాలా హర్షించదగ్గ విషయం అని కొనియాడారు . రాబోయే రోజుల్లో ఈ కమిటీ ద్వారా స్థానిక మాదిగ కుటుంబాలలో జరుగుతున్న ఇబ్బందులు , సమస్యల్ని పరిష్కరించుకుంటూ సంఘం అభివృద్ధి కొరకు కుటుంబాల అవసరాలు తీర్చుట కొరకు కమిటీ అంతా అనుక్షణం అందుబాటులో ఉండాలని తెలియపరిచారు . నూతన కమిటీ అధ్యక్షులుగా మానుకొండ ఉపేందర్ , ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి పల్లెల శ్రీను , జాయింట్ సెక్రెటరీగా మాతంగి అనిల్ కుమార్ , కోశాధికారిగా మేకల శ్రీనివాస్ , సంఘం గౌరవ అధ్యక్షులుగా కొల్లి విద్యాసాగర్ రావు , సంఘం గౌరవ సలహాదారులుగా గుండెపోగు చిరంజీవి , కొల్లి యేసు కమిటీ సభ్యులుగా కొల్లి ఉమా మహేష్ , కొండ్రు చైతన్య , చిర్రా వెంకన్న , వడ్లమూడి సందీప్ , ఏపూరి కృష్ణ , కిన్నెర రాము , గుద్దేటి మధు , పోలే పోగు శ్యాము , నారాపొంగు అశోక్ తదితరులతో కూడిన కమిటీని డివిజన్ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది .

నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మానకొండ ఉపేందర్ మాట్లాడుతూ నా మీద ఉంచిన నమ్మకాన్ని వ్యర్థపరచకుండా సంఘం కట్టుబాటులకు కొనసాగుతూ అన్ని విధాల ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ మాదిగ సంఘాన్ని అగ్ర భాగాన ఉంచుతాను అని తెలియపరిచారు . అలాగే స్థానిక సమస్యలు ఎటువంటి ఉన్న నా వంతుగా నేను మరియు నాతో కమిటీ సభ్యులందరూ తప్పకుండా పాల్గొని అక్కడ సమస్యలు పరిష్కరించి . ఎన్నో ఏళ్ల చిరకాల వాంఛ అయినటువంటి మాదిగ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు పాటుపడతామని తెలియపరిచారు .

### అటవీ జంతువులను వేటాడుతుండగా పట్టుబడ్డ

# ఆరుగురు వేటగాళ్లు

- వేటగాళ్ల నుండి బలమైన మారణ ఆయుధాలు స్వాధీనం
- గన్ను, కత్తి, గొడ్డలి, బుల్లెట్, కారుతో పాటు ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం

కేసు నమోదు చేసి కోర్టుకు తరలింపు

-తల్లాడలో విలేకరుల సమావేశంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్



**తల్లాడ ఏప్రిల్ 7 (ప్రజాకలం న్యూస్) :**

అటవీ జంతువులను వేటాడుతుండగా కొంతమంది వేటగాళ్ళను కాపు కాసి పట్టుకున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లా తల్లాడలో డీఎఫ్ వో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తల్లాడ రేంజర్ పరిధిలోని చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు బీటు పరిధిలోని అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి కొంతమంది వేటగాళ్లు జంతువులను వేటాడుతుండగా పట్టుబడ్డారని వివరించారు. ఉన్నతాధికారుల విశ్వసనీయ సమాచారం మేరకు బెండలపాడు అటవీ ప్రాంతంలో వేటగాళ్లు వచ్చారనే సమాచారంతో జిల్లా, తల్లాడ రేంజ్ పరిధిలో అధికారులు ఆ వేటగాళ్ళ కోసం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆంధ్రకు చెందిన హైదరాబాద్ లో ఉంటున్న నలుగురు వేటగాళ్లతోపాటు మరో ఇద్దరు స్థానికులను అరెస్టు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన పుష్పాల సుగ్రీవు, వెంకట శ్రీకాంత్, బొడ్డన నారాయణరావు, తినురం విజయ్ నాగరాజు తో పాటు స్థానికులు దేరంగుల మిధున్ కుమార్, బొర్రా సురేష్ లను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి గన్ను, కత్తి, మల్టిపుల్ గొడ్డలి, బుల్లెట్, కారు, ఆరు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ అటవీ ప్రాంతంలో జింకలు, చిరుత పులి తదితర అటవీ జంతువులు ఉంటాయని, వాటిని వేటాడేందుకు వచ్చినట్లు తెలిపారు. వీరికి మూడు సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆరుగురిని అదుపులోకి తీసుకొని కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు వెల్లడించారు. వేటగాళ్లు వస్తున్నారనే సమాచారంతో శని, ఆదివారాల్లో ప్రత్యేక పెట్రోలింగ్ చేయటం జరుగుతుందని తెలిపారు. లోకల్ గా ఉండే వారు కాకుండా హైదరాబాదు నుండి వేటగాళ్లు వస్తున్నారని వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఎవరైనా అటవీ జంతువులను వేటాడితే కఠిన శిక్షలు పడతాయని హెచ్చరించారు. ఈ అటవీ ప్రాంతంలో నిరంతరం గస్తీ ఏర్పాటు చేస్తున్నామని, ఎవరూ కూడా వన్యప్రాణులను వేటాడవద్దని సూచించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి రేంజర్ లావణ్య, డిఆర్ఓ కెవి రామారావు, తల్లాడ రేంజ్ పరిధిలోని అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఆరోగ్యమే మహాభాగ్యము

మధిర ఏప్రిల్ 7 ( ప్రజా కలం ప్రతినిధి )

మధిర పట్టణంలో పల్లె దవాఖాన ఆవరణంలో మండల న్యాయ చైతన్య సేవాధికార సంస్థ మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసిన జూనియర్ సివిల్ జడ్జ్ టీ కార్తిక్ రెడ్డి మాట్లాడుతు ఆరోగ్యమే మహాభాగ్యము అని దాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని,ముఖ్యంగా యువత గంజాయి,మత్తు పదార్థాలకి




అలవాటు పడి బానిసలు అయి విలువైన ఆరోగ్యాన్ని,జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు.బాలికలు మంచిగా కష్టపడి చదువుకుంటే ఉద్యోగం సంపాదించి వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడతారు అన్నారు.డాక్టర్లు పృథ్వి,వెంకట్ లాల్,జాహ్నవి లు మాట్లాడుతు ఎన్నో రకాల వ్యాధులు వ్యాప్తి చెంది అనేక రోగాలతో ఆరోగ్యం పాడు అవుతుంది అని తగిన జాగ్రతలు తీసుకుని ఆరోగ్యాన్నీ కాపాడుకోవాలి అన్నారు.సంపూర్ణ ఆరోగ్య సేవల్లో భాగంగా గత 30 సంవత్సరాల నుండి అనేక సార్లు అవార్డులు తీసుకుంటూ కరోనా కాలంలో శక్తీ వంచన లేకుండా తనదైన శైలిలో అనేక సేవలు అందించిన సీనియర్ ఏ.యన్.యం.ఫెసిలిట్ వంగూరి విజయకుమారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ,రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు కె.వి.ఆర్,సిడిపిఓ శారద శాంతి,పి.యల్.వి లు సుజాత,యశోద,ఆశాలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తండ్రికి దహన సంస్కారాలు చేసిన ముగ్గురు కూతుళ్లు

మధిర ఏప్రిల్ 7 ( ప్రజా కలం ప్రతినిధి )

మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో అనారోగ్యంతో మృతి



చెందిన బొమ్మెన పెద్ద వెంకటేశ్వర్లుకు తన ముగ్గురు కుమార్తెలైన చిలువేరు పూర్ణమ్మ , పొరల లక్ష్మి, తిగుళ్ల జ్యోతి కర్మకాండలను నిర్వహించరు.బొమ్మెన పెద్ద వెంకటేశ్వర్లుకు కొడుకులు లేకపోవడంతో ముగ్గురు కుమార్తెలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించరు. ఘటన చూసి గ్రామస్తులు కంట తడి పెట్టుకున్నారు.

# నా ఆరోగ్య నా హక్కు

## ప్రముఖ కవి శ్రీ పుల్లఖండం చంద్రశేఖర్

మధిర ఏప్రిల్ 7 (ప్రజా కలం ప్రతినిధి )

మధిర నా ఆరోగ్యం నా హక్కు అని ప్రముఖ సంఘ సేవకులు, కవి, పుల్లఖండం చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక టీవీఎం పాఠశాల నందు టీవీఎం వాకర్స్ తరపున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారిణి డా మాలతీ ఆదేశాల మేరకు ప్రపంచ ఆరోగ్యదినోత్సవంను పురస్కరించుకొని పలు చోట్ల




జన సమూహంలో ఆరోగ్య రక్షణ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా. పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో పారా మెడికల్ సిబ్బంది ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య అవగాహనా కార్యక్రమంలో భాగంగా పుల్ల ఖండం చంద్ర శేఖర్ మాట్లాడు తు ప్రతి ఒక్కరు నా ఆరోగ్యం నా హక్కు అంటూ ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇచ్చిన స్లోగన్ పాటిస్తూ అందరూ తమ తమ ఆరోగ్యాన్నీ కాపాడు కుంటూ మంచి జీవన విధానం కొన సాగాలని, ఆస్తులు ఎన్ని ఉన్నా ఆరోగ్యం సరిగా లేకపోతే అన్నీ వృధా అని ముందు వ్యక్తి గతం గా ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం కాపాడుకొనే బాధ్యత పై ద్రుష్టి పెట్టాలి అని యువత చెడు వ్య సనాలకు దూరంగా ఉండాలి అని, యోగ, వాకింగ్ ధ్యానం పై శ్రద్ధ పెట్టాలి అని తెలియపరిచారు.

## మార్పు స్వచ్ఛంద సంస్థ రక్తదానం శిబిరం విజయవంతం

వైరా ఏప్రిల్ 7 (ప్రజాకలం న్యూస్)

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం స్థానిక కామిశెట్టి కళ్యాణ మండపం నందు రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం.



మొత్తం 30 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని అన్నారు. ఎండాకాలం సీజన్ లో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, జి.వి.రామన్, మాదినేని నాగరాణి, కంచర్ల వీణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకర్గం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన.

పాలేరు ఏప్రిల్ 07(ప్రజా కలం న్యూస్)

నేలకొండపల్లి / ఖమ్మం రూరల్ ఆదివారం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకర్గంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి



మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. గువ్వలగూడెం గ్రామంలో వి. అప్పారావు కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన దంపతులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో గుర్రాలపాడులో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఎదులాపురం గ్రామంలోని మోసే బెతస్థ స్వస్థత మహాసభలకు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పుట్టినరోజున పలు సేవా కార్యక్రమాలు

వైరా ఏప్రిల్ 7 (ప్రజాకలం న్యూస్)

పుట్టినరోజు కార్యక్రమాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ




అన్నారు. లయన్ సరిత పుట్టినరోజును పురస్కరించుకొని మోటమర్రికి చెందిన జ్యోతికి కుట్టు మిషన్ అందజేయడంతో పాటుగా, జగదీష్ కు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగును అనంతరం వృద్ధాప్యంలో ఉన్న నిరుపేద మహిళకు చీరను అందించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి వెంకటేశ్వరరావు, శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, చింతోజు నాగేశ్వరరావు, మాదినేని సునీత, తదితరులు పాల్గొన్నారు.

## గండి మాసానిపేటలో జీవధాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు


ఎల్లారెడ్డి ఏప్రిల్ 07 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని గండి మాసానిపేటలో ఆదివారం స్థానిక జీవధాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్త్యాల సుజాత తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు జీవధాన్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది ఉ




చితంగా పరీక్షలు చేసి మందు గోలీలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నందున ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. వడదెబ్బ తగిలిన వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలన్నారు. చివరగా వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్త్యాల సుజాతను జీవధాన్ ఆసుపత్రి వైద్యులు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రవణ్ కుమార్ రాజు, వాహాబోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి

ఎల్లారెడ్డి (నాగిరెడ్డిపేట) ఏప్రిల్ 07 ప్రజా కలం ప్రతినిధి : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట మండలంలోని ఆత్మకూర్ గ్రామ శివారులో శనివారం రాత్రి జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. మండలంలోని మాసంపల్లి గ్రామానికి చెందిన గొర్రె నవీన్ 34 అనే వ్యక్తి ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో పని ఉందని ఇంట్లో భార్య సువర్ణకు చెప్పి శనివారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో తన ఫ్యాషన్ ప్రో బైక్ పై బయలుదేరాడు. ఆత్మకూర్ పిడబ్ల్యూడి రోడ్డుపై లచ్యానాయక్ అనే రైతు పొలం వద్ద నవీన్ ను ఏదో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో సంఘటన స్థలంలోనే నవీన్ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . తన భర్త మృతికి వరి పంట కోసే హార్వెస్టర్ మిషన్లపైనే అనుమానం ఉందని మృతుడి భార్య సువర్ణ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. కాగా మృతుడు నవీన్ కు భార్య ఇద్దరు మగపిల్లలు ఉన్నారు.








# అందరికి అందని ఆరు గ్యారెంటీలు

-కాంగ్రెస్ వచ్చి 120 రోజులు గడిచిన పూర్తిగా అమలు కానీ గ్యారెంటీలు

-తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన వేముల

హామీల అమలుకు ప్రశ్నించేవాడు అవసరం

నిజామాబాద్ ఎంపీ ఎన్నికల్లో బాజిరెడ్డి ని గెలిపించాల్సిన అవసరం వుంది

అరవింద్ పసుపు బోర్డ్ ఆఫీస్ ఎక్కడ

పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ఉన్న జీవన్ రెడ్డి ఒక్కసారి కూడా ఇక్కడ ప్రజలకు అగుపడలేదు

మోర్తాడ్ లలిత గార్డెన్ లో జరిగిన మోర్తాడ్,కమ్మర్పల్లి,ఏర్గట్ల మండలాల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి..ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

మోర్తాడ్,కమ్మర్పల్లి, ఏర్గట్ల నుండి భారీగా హాజరైన నాయకులు,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు



మోర్తాడ్ :(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 07 14 ఏండ్ల పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ గారు 10 ఏండ్లలో అనేక రంగాలలో అగ్రగామిగా నిలిపాడాని ,చెప్పినవి,చెప్పని అనేక హామీలు ఒక పద్ధతి ప్రకారం అమలు చేసారని ఎమ్మెల్యే అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అలవి కానీ హామీలు.ఇచ్చి ప్రజలను ఏమార్చి అధికారంలోకి వచ్చింది.. మొన్నటి ఎన్నికల్లో ఓట్ల తేడా కేవలం 1.8 శాతం మాత్రమే.. 100 రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తాం అని ఎన్నికలో ప్రచారంలో చెప్పారు ఇప్పుడు 120 రోజులవుతుంది.. ఒక్క బస్ హామీ తప్ప ఏ హామీ నెరవేర్చలేదు..ఉచిత విద్యుత్ అందరికి అని నిబంధనలతో కొందరికి చేశారు..ఫ్రీ సిలిండర్ అమలు సరిగ్గా లేదు..మొత్తం కట్టించుకుని సబ్సిడీ డబ్బులు ఎవరికి వేస్తున్నారో కూడా తెలియటం లేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదు.

ఈ సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అనేక హామీలను వీడియో స్క్రీన్ పై ఎమ్మెల్యే ప్రదర్శింపజేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల వీడియోలను గ్రామ గ్రామానా ఓటర్ల వద్దకు తీసుకెళ్లి హామీలు అమలు చేసారా లేకుంటే కాంగ్రెస్ కి ఎందుకు ఓటు వేయాలి అని అడగాలి అని కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ఉన్నారు..ఈ 5 ఏండ్లలో ఏనాడైనా మంచికి చెడుకు మీ గ్రామానికి వచ్చారా..ఏనాడు మీ వద్దకు రాని అభ్యర్థికి ఇప్పుడు మళ్లీ ఎంపీ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయాలి పసుపు బోర్డ్,ఎర్రజొన్నల మద్దతు ధర విషయంలో పోయిన ఎంపీ ఎన్నికల్లో కవితమ్మ కి ప్రజలు శిక్ష వేశారు.. మరి ఇక్కడ ఎంపీగా గెలిచి,కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి కూడా 5 రోజుల్లో పసుపు బోర్డ్ తెస్తా అన్న అరవింద్ 5 ఏండ్లు అయిన తెలేదు..మరి ఆయనకు ఓటు ఎందుకు వేయాలి.. ఇప్పుడు మళ్లీ మోడీ పసుపు బోర్డ్ జి.ఓ ఇచ్చాడు బోర్డు ఏర్పాటు అయ్యింది అని కొత్త నాటకం అడుతున్నాడు.

ఈ వేదికగా అడుగుతున్న పసుపు బోర్డు వెయిన్ దర్వాజ,ఆఫీస్,టాయిలెట్స్ లేదా కూర్చునే కుర్చీలు ఎక్కడ...రైతులకు చూపిస్తావా అని అన్నారు.. బాజిరెడ్డి గోవర్ధన్ 40 ఏండ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న రాజకీయ నాయకుడు..పార్లమెంట్ పరిధిలో ముప్పావు వంతు నియోజకవర్గాల్లో ఆయన ప్రాతినిధ్యం వహించాడు..అందరికి సూపరిచితుడు. బాజిరెడ్డి గోవర్ధన్ సమస్యలు వస్తే వెనక్కి పోయేవాడు కాదు ఫైటర్ అని ఎమ్మెల్యే అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వము ఇచ్చిన హామీలను అమలు పరచడానికి,ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ప్రజల పక్షాన నిలబడటానికి ఎంపీగా బాజిరెడ్డి ని గెలిపించాలని కోరారు.. హామీలు అమలు చేయకున్న మాకు ప్రజలు ఓట్లు వేశారు అనే పరిస్థితి వస్తే రాబోయే ఐదు ఏండ్లు కాంగ్రెస్ ఏ హామీ నెరవర్చదు.. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజలు ఒడిస్తారు అన్న భయం కాంగ్రెస్ కి కల్పిస్తేనే ఇచ్చిన హామీలు అమలు అవుతాయి.

పార్టీ పదవులు పొంది అధికారం అనుభవించి ఇప్పడు అధికారం పోగానే దేనికో ఆశపడి పార్టీ వీడుతున్నవారు నా దృష్టిలో నీచులు..పోయిన వారు పోయిన ఇక్కడ ఉన్నవారు అనిముత్యాలు..మీ సహకారం ఇలాగే ఉంటే ప్రజల పక్షాన పోరాడటానికి ముందుంటాను అని ఎమ్మెల్యే అన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతు ఈ ఎన్నికల్లో నాకు బాల్కొండ నియోజ వర్గము నుండి మంచి మెజారిటీ ఇవ్వండి.. ఎక్కడి కెళ్లిన పాజిటీవ్ వేవ్ ఉంది..నేను ఆర్మూర్,బాల్కొండ, నిజామాబాద్ రూరల్ లో పని చేసిన అనుభవం, ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. నన్ను ఎంపీగా గెలిపించండి రాబోయే 5 ఏండ్లు మీ సేవకుడిగా పని చేస్తాను.. నేను స్థానికున్ని కాకున్నా జగిత్యాల లోని ప్రజలు కూడా నాకే ఓటు వేస్తాం అంటున్నారు.. జీవన్ రెడ్డి అధికారం అనే అహంకారంతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తాడు అంటున్నారు.కోరుట్ల నియోజకవర్గ ప్రజలు సైతం అరవింద్ కి మళ్ళీ ఒకసారి గట్టిగా బుద్ధి చెబుతాం అంటున్నారు. ఎంపీ అరవింద్ ఏ రోజు మీ గ్రామాల్లో కి వచ్చి ఒక్క పని చేసిన వాడు కాదు.. అహంకారం , అనుకోకుండా వచ్చిన ఎంపీ పదవి గర్వం తప్ప గెలిపించిన ప్రజలకు పని చేయాలన్న సోయి లేనివాడు అరవింద్ నన్ను గెలిపిస్తే ఉంటే పార్లమెంట్ సమావేశాలప్పుడు ఢిల్లీలో ఉంట లేదంటే ఇక్కడ ప్రజల మధ్యలోనే ఉంటాను అన్నారు..

### గత పదేళ్లలో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు....

# ఎంపీ బీబీ పాటిల్ చేసింది శూన్యం

- మళ్లీ ఏం ముఖం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతావు పాటిల్
- ప్రజల సహకారంతో రానున్న ఎంపీ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తాం
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ధ్వజం

ఎల్లారెడ్డి ఏప్రిల్ 07 ప్రజాకలం ప్రతినిధి : గత పది సంవత్సరాలుగా జహీరాబాద్ నియోజకవర్గ ఎంపీగా పనిచేసిన బీబీ పాటిల్ నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యమని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. గత పదేళ్లలో నియోజకవర్గ ప్రజల బాధలు పట్టించుకోలేదు, ప్రజల మంచి చెడులలో పాలు పంచుకోలేదని ఆయన విమర్శించారు. ఒక్క నిరుద్యోగికైనా జాబ్ ఇప్పిచ్చారా ? ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అయినా కట్టించారా ? అని ఆయన ప్రశ్నించారు. ఏ పని చేయనప్పుడు మళ్లీ తిరిగి ఎంపీ ఎన్నికల్లో మీకు ఓటు ఎందుకు వేయాలో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీరు అధికారంలో ఉన్నపుడు రైతులకు రుణమాఫీ చేసారా ? రైతులకు నష్టపరిహారం ఇచ్చారా ? అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టం పరిహారం ఇప్పించారా ? రైతులు చనిపోతే పట్టించుకున్నారా ? అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పిన తర్వాతే బీబీ పాటిల్ నియోజకవర్గ ప్రజలను ఓట్ల అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నపుడు లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన రైతు వడ్ల కల్లం దగ్గర చనిపోతే కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి మదన్ మోహన్ లు వారి కుటుంబానికి అండగా నిలచి, ఆర్థిక సహాయం కూడా అందించారని గుర్తు చేశారు. ఎంపీగా ఉన్నది బీబీ పాటిల్ కనీసం ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించలేదన్నారు. అందుకే త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలో మీకు గట్టిగ బుద్ధి చెప్పడానికి జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అప్పటి ఎంపిగా పనిచేసిన సురేష్ షెట్కార్ కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ ను ఒప్పిచ్చి రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన గొప్ప నేత షెట్కార్ అని కొనియాడారు. ఇలా పని చేసే నేతకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశాల మేరకు ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాంరెడ్డి, నాగం గోపికృష్ణ, విద్యాసాగర్, సామెల్, బిట్ల సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మండల యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

### - ప్రెసిడెంట్ గా సంతోష్ నాయక్,
### వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆశమొల్ల సాయిబాబా

ఎల్లారెడ్డి ఏప్రిల్ 07 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలం యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్షులు సంతోష్ నాయక్ తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన నూతన కార్యవర్గం వివరాలను వెల్లడించారు. అధ్యక్షులుగా సంతోష్ నాయక్, ఉపాధ్యక్షులుగా కిరణ్ తేజ, నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆశమొల్ల సాయిబాబా, జనరల్ సెక్రటరీ గా మహిపాల్ నాయక్, సెక్రటరీలుగా వసంత్, అశోక్, సోషల్ మీడియా ప్రతినిధిగా అజ్మీరా నగేష్ నాయక్ లను ఎన్నుకున్నామన్నారు. వీరంతా తమకు పదవి బాధ్యతలు అప్పగించిన స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావుకు ప్రత్యేకతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహణ

ఎల్లారెడ్డి ఏప్రిల్ 7 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మోడల్



స్కూల్లో ఆదివారం నిర్వహించిన ఆరవ తరగతి విద్యార్థుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపల్ సాయిబాబా తెలిపారు. మొత్తం 218 విద్యార్థులకు గాను 188 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు. మిగతా 30 మంది విద్యార్థులు గైరాజరైనట్లు ఆయన వెల్లడించారు.

## రైతు ద్రోహి కాంగ్రెస్ ప్రభుత్వం

### పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్

గజ్వేల్:07 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ లు రైతులపై కపట ప్రేమ చుపిస్తున్నాయి అన్నారు రైతు ద్రోహి కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల పేరుతో గారడీ చేస్తూంది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలీ అని డిమాండ్ చేస్తున్నాం అన్నారు అలాగే పదిహేను వేల రూపాయలు రైతు భరోసా రైతుల ఖాతాల్లో



జమచేయాలి కరువుతో నష్టపోయిన రైతులకు పంటనష్టం కింద ఇరువై ఐదు వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. పన్నెండు వేల రూపాయలు రైతు కూలీల అకౌంట్లో జమచేయాలి వడ్లకు క్వింటాలుకు ఐదు వందల బోనస్ హామీ ఇచ్చినట్లు గానే తక్షణమే అందించాలి అని డిమాండ్ చేస్తున్నాం అన్నారు లేని పక్షంలో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం బిజెపి రైతుల కోసం పెట్టిన సత్యాగ్రహ దీక్ష కేవలం ప్రారంభం మాత్రమే అన్నారు. రైతుల కోసం బిజెపి జంగ్ సైరన్ మోగిస్తూది అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు కోలుపుల నరేందర్, ఐల మహేందర్, మంద వెంకటేష్, బిజెపి గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు మైస విజయ్, నాయిని సందీప్, చేప్యాల వెంకట్ రెడ్డి, వడ్డేపల్లి ప్రసాద్, నరసింహ ముదిరాజ్, బిజెపి గజ్వేల్ పట్టణ కోశాధికారి లింగంపల్లి హరి కుమార్, బిజెపి గజ్వేల్ పట్టణ మహిళా మోర్చ అధ్యక్షురాలు కుంకుమ రాణి, బిజెపి గజ్వేల్ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు సంగేం కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రెండు నెలలు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.

ప్రజాకలం పాల్వంచ ప్రతినిధి ఏప్రిల్ 07

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం తోగూడెం మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రిడ్ నుంచి నీటి సరఫరా, రోజువారి నీటి డిమాండ్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి శుద్ధి ప్రక్రియలోని దశలను పరిశీలించారు. వేసవి కాలం ప్రతీ ఇంటికి నల్లానీరు చేరేలా చర్యలు తీసుకోవా లన్నారు. నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీరు సర ఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే రెండు



నెలలు చాలా కీలకమని నీటి సరఫరా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ ఏ ఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మిషన్ భగీరథ నుంచి నీటి సరఫరా లేని ప్రాంతాలకు స్థానిక వనరులు బావులు, బోర్లు ద్వారా నీళ్లు అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. వాటర్ ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి చుట్టూ క్లోరినేషన్ చేయాలని గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న చేతి పంపు, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలకు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు నీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ ఇంజనీర్ లు, పాల్వంచ ఎమ్మార్వో, మరియు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మారు మ్రోగిన బీసీ సభ

### -కలసి కట్టుగా ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష గెలుపు కోసం కృషి చేయండి కూటమి నాయకులు

### టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి... ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష....



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఏప్రిల్ 7: రాష్ట్రము లో టీడిపి, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పని చేయాలి అని,ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవ రావు, గుండాల టీడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పేరాల వెంకన్న, టీడీపీ పార్టీ సీనియర్ బీసీ నాయకులు సాయిలు బాబు అధ్వర్యంలో ఆదివారం నాడు గుండాల గ్రామంలో జరిగిన జయహో బిసి కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు.వైసీపీ పాలన అరాచక పాలన అని అటువంటి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే అవకాశం వచ్చింది అని అన్నారు.వైసీపీ నాయకులు దౌర్జన్యాలు ఆగడాలు ఇక చెల్లవు అని అన్నారు. వైసీపీ ప్రభుత్వము రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, దాన్ని ఎండ గట్టలంటే జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో టీడిపి నీ అత్యదిక మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వ హాయం లో బీసీ ల కోసం ఎన్ని సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడుకు అమలు చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక బీసీ ల అభివృద్ధిని సంక్షేమాన్ని పూర్తిగా మరచిపోయింది అని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి మీ అమూల్యమైన ఓటు ద్వారా టీడీపీ నీ అధికారం లోకి తీసుకువచ్చి వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

అలాగే వైసీపీ నాయకులు గిరిజనుల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని గిరిజనులకు అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు..అనంతరం వైస్ ఎంపీపీ దోంతు మంగేశ్వర రావు మాట్లాడుతూ...జనసేన టీడిపి బీజేపీ పార్టీలు బలపర్చిన రంపచోడవరం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి నీ అలాగే ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా సీనియర్ నాయకులు కిలారి వేంకటేశ్వర రావు, మాజీ యం పీ టీ సీ నిడదవోలు సూర్యనారాయణ,పాటి చలపతి , గడేసుల రంజిత్ కుమార్ నలజలా శ్రీకాంత్, దండముడి రాంబాబు బచినేని మల్లయ్య,మచినేని రాజేష్, బానోత్ సుక్రు, గుత్తా వెంకన్న,రెడ్డి రామకృష్ణ, వీ ర్ల శ్రీకాంత్, చింత నరసింహారావు, గోగ్రుముచ్చు రాము, నడిపింటి వెంకన్న, మరియు తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.

### ఫిర్యాదు చేసి పదిహేను రోజులు గడుస్తున్నా చర్యలెందుకు తీసుకోవడం లేదు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07

ఎన్నికల కోడ్ ఉల్లంఘించి సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పై వెంటనే చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ గత నెల 23వ తేదీన స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ శ్రేణులు ఎన్నికల నిబంధనలను అతిక్రమించి పాల్వంచ మండలంలోని తోగ్గూడెం, జగన్నాథపురం గ్రామాల్లో అనుమతులు లేకుండా ఎన్నికల కోడ్ ను అతిక్రమించి సమావేశాలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని పేపర్ క్లిపింగ్స్, ఫోటోలతో సహా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి పదిహేను రోజులు గడుస్తున్నా చర్యలు తీసుకోకుండా విచారణ పేరిట కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.

తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని అధికారులు తక్షణమే స్పందించి ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే పై,సిపిఐ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందెల సందీప్, తాటిపాముల హరిక్రిష్ణ, ధనుంజయ్, నన్ను తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం మండలం, కుటూరు గ్రామానికి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు ని దురుద్దేశంగా అడ్డుకోవడం నీచమైన చర్య

### -వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఎటపాక మండల కమిటీ



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఏప్రిల్ 7

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం,రాజుపేట గ్రామం నందు ఎటపాక మండల వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీ పాత్రికేయుల సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వైకాపా సేవాదళ్ కార్యదర్శి కురినాల (బుజ్జి) వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వేలువడిన దగ్గర నుండి రంపచోడవరం నియోజకవర్గంలో అవిశ్రాంతంగా గడిచిన ఐదేళ్లు గా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాల మేలులను, అభివృద్ధిని ప్రతి గ్రామం లో ఎమ్మెల్సీ అనంత బాబు వివరిస్తూ సాగుతున్న వేళ కూనవరం మండలం,కుటూరు గ్రామానికి చెందిన స్థానిక యువత ఎన్నికల ప్రచారాని వక్క ప్రణాళిక ప్రకారం, దురుద్దేశపూర్వకంగా అడ్డుకొవడం పాశవిక చర్య గా అభివర్ణించడం జరిగినది అంతేకాక ఎన్ని శక్తులు ఏకమైనా రంప చోడవరం నియోజకవర్గంలో ఎగిరేది వై.ఎస్.ఆర్సిపి జెండా యేనని రెండవసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగులపల్లి ధనలక్ష్మి విజయం తధ్యమని జరిగిన ఘటనను తీవ్రతి తీవ్రంగా ఖండించడం జరిగింది అంతేకాక అల్లూరి సీతారామరాజు జిల్లా వై.కా.పా జిల్లా కార్యదర్శి దామర్ల రేవతి, నెల్లిపాక ఎంపీటీసీ బురం అంజలి స్పందిస్తూ కూనవరం, ఎటపాక మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన మహిళా ప్రజాప్రతినిధులం అని చూడకుండా కూటూరు గిరిజన యువత అసభ్యకరంగా ప్రవర్తించారని ఇలాంటి దుష్ట రాజకీయాలు వెనక్కుండి నడిపించే సదరు పార్టీ నాయకులు మానుకోవాలని తెలిపారు.

ఇదెక్రమం లో ఎటపాక మండల యువజన నాయకులు గొల్లపల్లి శివ బాబు స్పందిస్తూ ఎమ్మెల్సీ అనంత బాబు గారు యువతకి ఆదర్శ ప్రాయుడు అని ఆయన జడ్పీటీసీ నుండి ఎమ్మెల్సీ వరకు గిరిజన ప్రాంత ప్రజానికం అఖండ ఆశీస్సులు తో ఎదిగిన తీరు అద్భుతమని ఇటువంటి ప్రజానాయకుడు మన మధ్యలో ఉండటం మనకెంతో గర్వకారణం అని సోషల్ మీడియాలో ఎమ్మెల్సీ మీద వస్తున్నటువంటి ఆరోపణలు పచ్చ మీడియా చేస్తున్న దుష్ప్రచారాలు తీవ్రంగా ఖండిస్తున్నామని గిరిజన ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో శీలం నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ తోట శశి కుమార్, సచివాలయ కన్వీనర్లు ముత్తిపోయిన రాము,బూరం ప్రభాకర్, ధనపాల కుమార్, మాచర్ల బాబురావు, సజ్జా సింహాచలం పెనుబల్లి మంజు గృహ సారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి.

- ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సభ్యులు షేక్ సోందుపాషా.
- పేద ముస్లింలకు రంజాన్ తోఫాలు పంపిణీ.
- రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07

సమాజంలోని పేదలకు సేవ చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్' సభ్యులు,కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం మండల కేంద్రంలోని తన నివాసంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 50 కుటుంబాలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని సేమియాలు, పాలు ఇతరత్రా పదార్థాలతో కూడిన రంజాన్ తోపాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాహ్ కృపకు పాత్రులవుతారని అన్నారు. అంతేకాకుండా పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ తోపాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పురానిపేట్ చర్చిలో నిత్యవసర సరుకుల పంపిణీ

భీంగల్:(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 07

జిల్లా నిజామాబాద్ బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని పురానిపెట్ చర్చిలో ఆదివారం రోజు ప్రేమ స్వరూపి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు



మరియు అధ్యక్షులు డాక్టర్ పాల్ విశ్వనాథం గారి సూచన మేరకు విధవరాళ్లకు నిత్యవసర సరుకుల పంపిణీ బేతేస్ద చర్చ్ పురానిపేట్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దైవజనులు బెతేస్తా సంఘ కాపరి పాస్టర్ ఫిలోమోన్, పాస్టర్ డి సామ్యూల్, బ్రదర్ హనోక్, భీమ్గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోధిరే స్వామి మరియు సాగర్, శివ క్రాంతి, దైడి.సురేష్ పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ గాలుపుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి - కుమార్ యాదవ్

కూకట్ పల్లి, ఏప్రిల్ 07, ప్రజా కలం ప్రతినిధి:

మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని బీజేవైఎం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్. ఆదివారం కూకట్ పల్లి బిజెపి కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ సాయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ కార్యకర్తల సమావేశానికి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవేళ్ళ మహేందర్ గారితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా పార్టీ వ్యవస్థాపకులు దినదయల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలిపు కొరకు యువమోర్చా కార్యాచరణ గురించి మరియు భవిష్యత్ కార్యక్రమాల గురించి నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.



## రంగంపేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

మెదక్ ఏప్రిల్ 07(ప్రజాకలం ప్రతినిధి) కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని



సొసైటీ సీఈవో నవీన్, రైతులతో కలిసి ఆదివారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే రైతులు వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. అంతేకాకుండా తుక్కాపూర్ పైతర కోనాపూర్ మందాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీరప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేటగాళ్ళ ఉచ్చుకు బలైన చిరుత

### ఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 07.

దౌల్తాబాద్ శివారు అటవీ ప్రాంతంలో వేటగాళ్ళ ఉచ్చుకి బలైన చిరుత కాల్చి చంపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అడవిలో వేటకు వెళ్లిన



పలువురు అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులో పడి చిరుత మృతి చెందింది ఇది గమించిన వేటగాళ్లు కళేబరాన్ని దహనం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించి అనుమానితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సిఐ లతీఫ్ తెలిపారు. వారితో పాటు ఎస్ఐ ప్రేమ్ దీప్, ఫారెస్ట్ అధికారులు ఉన్నారు.

## వెల్దుర్తి పోలీసుల నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణం బలి

### రోడ్లపై దాన్యం ఆరబెట్టిన రైతులకు అవగాహన కల్పించలే



మెదక్ ఏప్రిల్ 07(ప్రజాకలం ప్రతినిధి)రోడ్లపై దాన్యం ఆరబెట్టిన రైతులకు వెల్దుర్తి పోలీసులు అవగాహన కల్పించకపోవడంతో ఓ నిండు ప్రాణం బలి అయింది. వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. వెల్దుర్తి నుంచి కుక్కునూరుకు వెళ్తున్నా ఒక ద్విచక్ర వాహనం అదుపుతప్పి ధాన్యం కుప్పను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మానేపల్లి గ్రామానికి చెందిన దుబాసి రఘుపతి(40) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. రైతులు రోడ్డుపై ఇష్ట రాజ్యాంగా దాన్యం ఆరబెట్టడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న పోలీసులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడంపై పలువురు మండిపడుతున్నారు.

## జర్నలిస్టులకు మొట్టమొదటిసారిగా పోస్టల్ బ్యాలెట్

మెదక్ ఏప్రిల్ 07(ప్రజాకలం ప్రతినిధి) మెదక్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల కోరిక మేరకు మొట్టమొదటిసారిగా జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ను ప్రవేశపెడుతున్నట్లు



జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మీడియా అథారిటీ పాస్ తీసుకుంటున్న జర్నలిస్టులు పోస్టల్ బ్యాలెట్ ని వినియోగించుకోవాలని, వారికి మొదటగా డిపిఆర్ఓ కార్యాలయంలో ఫారం 12ను ఈనెల 8 నుంచి అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని జర్నలిస్టులు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఫారం 12 తో పాటు అక్రిడిటేషన్ కార్డు జిరాక్స్, పార్లమెంట్, శాసనసభ నియోజకవర్గం పేరు, పోలింగ్ కేంద్రం నెంబర్, ఓటరు జాబితాలో క్రమ సంఖ్య అన్నింటిని సమగ్రంగా చేసి ఈ నెల 10వ తేదీలోగా డిపిఆర్ఓ కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు.

## కరాటేలో ఉత్తమ ప్రతిభా కనబర్చిన బండలింగాపూర్ విద్యార్థులు

మెట్ పల్లి, ఏప్రిల్ 7 (ప్రజాకలం ప్రతినిధి) :బండ లింగా పూర్ జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ కరాటే శిక్షకులు నవీన్ అధ్వర్యంలో రెండవ బెల్ట్ పరీక్షా కార్యక్రమం జిల్లా ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో బండలింగాపుర్ గడి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ బెల్ట్ పరీక్షలో 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బెల్ట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులు మెరిట్ విభాగంలో ప్రథమ స్థానంలో మహిత బంగారు పథకం, ద్వితీయ స్థానంలో శ్రీ హర్షిని వెండి పథకం, తృతీయ స్థానంలో మనితెజ్ కాంస్య పథకాలు సాదించారు. అనంతరం జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ చేతులమీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇలాంటి యుద్ధ విద్యలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకూ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు నవీన్, కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



## మన్యవార్ కాన్షీరాంతో కరచలనం చేసిన

# సేవకుడు అస్తమయం



ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 07

1998లో ముంబైలోని తెలుగు ఎస్సీ ఎస్టీ ప్రజలు తొలి సారిగా మాన్యవర్ కాన్షీరాం ను డిల్లీ నుంచి ముంబైకి పిల్చి బహిరంగ సభను ఎర్పాటు చేసిన ఘనత ఉంది. ఇది ముంబై తెలుగువారు చేసిన ఐతిహాసిక గొప్ప ఘటన. ఈ కార్యక్రమంలో క్రియాశీల పాత్ర వహించిన ఘనత దివంగత కూన శాంతరావు గారిది. వీరికి కాన్షీరాంతో కరచలనం చేసిన ఘనత దక్కింది. వీరు జిల్లా నిజామాబాద్ మోర్తాడ్ మండలం పాలెం గ్రామ వాస్తవ్యులు. వీరి తండ్రి ముంబైలో 1948లో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి మీటింగులు సభలకు హాజరైన వ్యక్తి. చివరికి అంబేద్కర్ అంతిమయాత్రలో అంతక్రియల్లో పాల్గొన్న విషయం అంబేద్కరైట్లకు విదితమే. అయితే శాంతరావు ఆదివారం సాయంత్రం ముంబై నాయహార్ హాస్పిటల్ నందు అనారోగ్యంతో మృతి చెందారు. వీరికి ఓ కుమారుడు కుమార్తె ఉన్నారు. వీరు బి.ఇ.ఎస్.టి లో విధి నిర్వహణలో ఉండిరి. వీరి ఫ్యునరల్ సోమవారం జరగనున్నాయని అతని తమ్ముడు మూల్ నివాసి మాలజీ మన క్రైస్తవ మరియు బహుజన లోకానికి తెలియజేశారు. శాంతరావు గారు ముంబైలోని కామటిపురా, కింగ్స్ సర్కల్ లోగల అతి పురాతన ఆంధ్ర హరిజన సేవా సంఘం, అంటాప్ హిల్ లోని డాక్టర్ అంబేద్కర్ తెలుగు సంఘాలకు అడ్వైజర్ గా కృషి చేశారు. చివరి దశలో పరెల్ అర్.ఎం.ఎం టీ.సి మెథడిస్ట్ తెలుగు సెంట్రల్ చర్చ్ లో పెద్ద మన్నిగా, ఆత్మీయంగా వ్యవహరించిన ఘనత శాంతరావు గారిది.



## భక్తుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

### -ట్రస్టు అధ్యక్షుడు డా.ఏగోలపు సదయ్య గౌడ్

సుల్తానాబాద్, ఏప్రిల్ 07: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని శాస్త్రీనగర్ లో బోడ్రాయి విగ్రహాప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గత శుక్రవారం నుండి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట అధ్యక్షుడు డా.ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ వేసవికాలం ఎండలను దృష్టిలోపెట్టుకుని బోడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



చేసి భక్తుల దాహార్తిని తీర్చుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వేగోళం ఓం చందర్ గౌడ్, బుర్ర సతీష్ గౌడ్, బుసారపు సంపత్, ముక్కెర్ల సురేందర్, విజ్జగిరి కొమురయ్య, బండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యను తలపించేలా రామనవమి శోభాయాత్ర

### -హిందువాహిని జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్



పెద్దపల్లి, ఏప్రిల్07 (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రపంచం మొత్తం ప్రస్తుతం హిందుత్వం వైపు చూస్తోందని, హిందుధర్మం పట్ల విదేశీయులు ఆసక్తిని ప్రదర్శించడం ఇందుకు నిదర్శనమని హిందువాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యంకార్ సాయికుమార్ అన్నారు. ఈనెల 17న శ్రీరామ నవమిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ప్రచార గోడ పత్రులను పట్టణ అధ్యక్షుడు పూసాల శ్యాం ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ అయోధ్యాపురిని పెద్దపల్లి ప్రజలకు చూపించేలా శోభాయాత్ర సాగనుందని తెలిపారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం జరుగుతున్న మొదటి శ్రీరామనవమి కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ వేడుకలను విశ్వవ్యాప్తంగా హిందువులు ఎంతో ఘనంగా జరుపుకోనున్నారని పేర్కొన్నారు. శోభాయాత్రకు హిందువులు పెద్ద సంఖ్యలో హాజరై శక్తిని ప్రదర్శించాలని సాయికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర సంఘచాలక్ చెరుకు మహేష్, ప్రముఖ వ్యాపారవేత్త బాలకిషన్ జకోటియా, బీజేపీ నాయకులు శిలారపు పర్వతాలు, అల్లెంకి శ్రీనివాస్, కౌన్సిలర్ ఉప్పు కృష్ణమూర్తి, వివిధ కుల సంఘాల పెద్దలు, హిందూవాహిని కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ గా కోండి సతీష్

పెద్దపల్లి, ఏప్రిల్ 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)



యువజన కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ గా కోండి సతీష్ ను నియమించినట్లు తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం రాష్ట్ర చైర్మన్ సల్ల నరేష్ కుమార్ ప్రకటించారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలుపొందె విధంగా యువజన కాంగ్రెస్ ను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, ఇండియన్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు శివసేనారెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ ఖాలీద్ లకు కోండి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా మల్లన్న జాతర

మెట్ పల్లి రూరల్ ఏప్రిల్ 07(ప్రజా కలం ప్రతినిధి):

మెట్ పల్లి మండలం కొండ్రికర్ల గ్రామంలో ఆదివారం రోజున ఘనంగా మల్లన్న జాతర నిర్వహించడం జరిగింది. ఏటా పెద్దపూర్ మల్లన్న జాతర జరిగిన తదుపరి ఆదివారం రోజున జరిగే కొండ్రికర్ల మల్లన్న జాతర గ్రామ ప్రజలు బోనాలు వేసి జాతరను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, యాదవ కుల సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దయచేసి నాభర్తని బ్రతికించండి.

మెట్ పల్లి, ఏప్రిల్ 7 (ప్రజాకలం ప్రతినిధి) :రెండు కిడ్నీలు చెడిపోయి, చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తన భర్తని బ్రతికించండి అంటూ దాతల్ని వేడుకుంటుంది.. ఒక భార్య... వివరాల్లోకి వెళ్తే మల్లాపూర్ మండలం ముత్యంపేట





గ్రామానికి చెందిన సామల్ల తిరుపతి గత నాలుగేళ్లుగా రెండు కిడ్నీలు చెడిపోయి డయాల్సిస్ మీదే ఆధారపడి బ్రతుకుతున్నాడు. నాలుగేళ్లుగా ఎలాంటి పని చేయకపోవడంపైగా ఉన్న డబ్బులు నెలసరి మందులకు కేటాయించడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా కుదేలయింది. ఇంతలోనే అతని కిడ్నీల ఆరోగ్యాన్ని పరిశీలించిన డాక్టర్లు కనీసం ఒక కిడ్నీని మార్పిడి చేస్తే తప్పా అతడు బ్రతడం కష్టం అని చెప్పడంతో, అతని భార్య లావణ్య తన కిడ్నీని ఇవ్వడానికి సిద్ధమయ్యింది. కానీ ఆపరేషన్ చేయడానికి మూడు లక్షల రూపాయలు కావాలని డాక్టర్లు చెప్పడంతో అట్టి డబ్బులు లేక ఆ దంపతులు ఇప్పుడు చావే శరణ్యం అంటూ తల పట్టుకు కూర్చున్నారు. ఈ దారుణ పరిస్థితుల్లో ఆ దంపతులకు దాతలు ఆసరాగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దాతలు తమకు తోచిన సహాయాన్ని వారి ఫోన్ పే / గూగుల్ పే 8309424664 నెంబర్ కి ఆర్థిక సాయం పంపి వారిని ఆదుకోవాల్సిన కోరుతున్నారు.

## మాల సంఘం నూతన అధ్యక్షులుగా గౌరి ప్రభాకర్ ఏకగ్రీవ ఎన్నిక

ఎండపల్లి : ఏప్రిల్ 7 (ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో మాల సంఘం నూతన కార్యవర్గన్ని ఆదివారం ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గౌరి ప్రభాకర్ ని ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా దేవి నర్సయ్య (బాబు ) ప్రధాన కార్యదర్శి ఆల్క లచ్చయ్య కార్యదర్శి అనే శ్రీనివాస్ కోశాధికారిగా అనే మల్లయ్య కార్యవర్గ సభ్యులుగా దేవి చుక్కయ్య దేవి భీమయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గౌరి ప్రభాకర్ మాట్లాడుతూ... మాల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల కృషి చేసిన కుల బంధావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాల సంఘం అభివృద్ధికై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవి భీమయ్య కనకయ్య మేసు భీమయ్య అనే శంకరయ్య దేవి చిన్నయ్య దేవి ప్రవీణ్ దేవి విక్కీ గౌరి చిరంజీవి దేవి రవీందర్ మేసు ప్రదీప్ మనోజ్ కుమార్ దేవి మహేష్ దేవి చందు దేవి వెంకటేష్ దేవి నగేష్ దగ్గుల చందు జూపాక నరేష్ పిట్ట స్వామి దేవి పోచయ్య దేవి అనిల్ ఆల్క ప్రశాంత్ దేవి చంద్రక్రాంత్ ఆల్క బాబు ఆల్క పతి మహిళలు కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో బాలింత మృతి

పెద్దపల్లి, ఏప్రిల్ 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

బాత్రూమ్‌లోకి వెళ్లిన బాలింత విద్యుదాఘాతంతో దుర్మరణం చెందింది. ఈ ఘటన మృతురాలి పుట్టినిల్లయిన పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలం శివపల్లిలో చోటుచేసుకుంది. జూలపల్లి ఎస్సై శ్రీధర్ కథనం ప్రకారం శివపల్లి గ్రామానికి చెందిన ఊట్ల పరమేశ్వరి-వెంకటేశం దంపతుల చిన్న కుమార్తె గద్దె కీర్తి(31)కి రామగుండంకు చెందిన స్వాగత్‌తో 2021లో వివాహమైంది. వృత్తిరీత్యా కీర్తి, ఆమె భర్త హైదరాబాద్‌లో ఉంటున్నారు. కీర్తి కి 15రోజుల క్రితం పాప పుట్టగా, పుట్టినిల్లు శివపల్లికి వచ్చింది. శుక్రవారం రాత్రి కీర్తి ఇంటి పక్కనే ఉన్న బాత్రూమ్‌లోకి వెళ్లింది. కాసేపటికే పెద్ద శబ్దం రావడంతో తల్లిదండ్రులు వెంటనే అటుగా వెళ్తున్న నాంపల్లి ప్రశాంత్ సాయంతో బాత్రూమ్ తలుపు పగులగొట్టి లోనికి వెళ్లి చూడగా కీర్తికి కరెంట్‌షాక్ తగిలి కిందపడి ఉంది. తలకు బలమైన గాయమై రక్తస్రావం కావడంతో హుటాహుటిన సుల్తానాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే కీర్తి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతురాలికి 15 రోజుల పాప ఉంది. పాపను చూసి గ్రామస్తులు, బంధువులు కంటతడి పెట్టారు.



### రాజ్యాంగాన్ని గౌరవించే
# పార్టీలకే ఓటేయ్యాలి

## -మానవ హక్కుల వేధిక విస్తృత ప్రచారం



పెద్దపల్లి,ఏప్రిల్ 07: (ప్రజాకలం జిల్లాప్రతినిధి) వే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలో ప్రజలను, ప్రజస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీకే ఓటు వేద్దామని మానవ హక్కుల వేధిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్క ఐలయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే సుల్తానాబాద్, పెద్దపల్లి పట్టణాల్లో మానవ హక్కుల వేధిక ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకూ విద్వేష రాజకీయాలు పెరిగిపోతున్నాయని,రాజ్యాంగం,ప్రజల హక్కులపై పాలకులకు కనీస గౌరవం లేని పరిపాలన కేంద్రంలో కొనసాగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం,పేదరికం,దేశ ఆర్థిక స్థితి గతులు రోజు రోజుకూ దిగజారిపోతున్నాయని,దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీలు లేకుండా చేయడం,మత విద్వేషాలు రెచ్చగొట్టడం,హక్కుల గురించి మాట్లాడే వారి గొంతు నొక్కడం నేడు కేంద్ర పాలకులు అవలంభిస్తున్నారని అన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రజల మధ్య అనేక రకాల విద్వేషాలను సృష్టించే రాజకీయ పార్టీలను ప్రజలు ఆదరించకూడదని విజ్ఞప్తి చేశారు.

రాజ్యాంగాన్ని,ప్రజలను గౌరవించే పార్టీలను గెలిపించాలని కోరారు.ఒక వేల అటువంటి పార్టీల అభ్యర్థులు బరిలో లేకపోతే నోటాకైనా ఓటు వేయాలి తప్ప,పొరపాటున కూడా ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించే పార్టీలను పాలకులుగా ఎన్నుకోకూడదని కోరుతూ ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేధిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీసభ్యులు ఎన్. అచ్యుత్ కుమార్,ఎం. కిరణ్,సదానందం,కొత్తూరు కుమార్ పాల్గొన్నారు.

# ఓటు హక్కు అవగాహన పై సైకిల్ యాత్ర

## -యాత్ర చేస్తున్న సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు
## -సంఘీభావం తెలిపిన ఆలయ అర్చకులు



జగిత్యాల ఏప్రిల్ 07,( ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ఎన్నికల నోటిఫికేషన్ వెలువైనప్పటి నుండి జిల్లాలో అన్నీ గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్ అవగాహనపై సైకిల్ యాత్ర చెస్తున్న కోహెడ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన సామజిక కార్యకర్త, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు గత వారం రోజులుగా చేస్తున్నా సైకిల్ యాత్ర ఆదివారం రోజు కొండగట్టు అంజన్న దేవాలయం చేరుకోగా ఆలయ అర్చకులు సంఘీభావం తెలిపారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిష్పాక్షపాతంగా, స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని సత్తాచాటాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని దాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా పోలింగ్ రోజు ఎక్కడికి వెళ్లకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. ఓటు ద్వారా చైతన్యం వస్తుందన్నారు. బాధ్యత ఓటు హక్కును వినియోగించి దేశాన్ని మార్చవచ్చు అని అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర స్థాయి పోలింగ్ నమోదులో రెండవ స్థానం రావడం శుభపరిణామం అన్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి స్థానం కోసం ప్రయత్నించాలని అన్నారు. గత పది ఏళ్ళు గా అనేక సేవా కార్యక్రమాలు రాజు నీ అర్చకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో కొండగట్టు అంజన్న స్వామి భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రహదారిపై చేరిన డ్రైనేజీ నీళ్లు

# సీసీ రోడ్డు ఎక్కిన మురికి నీళ్లు

## -పట్టించుకోని మున్సిపల్ అధికారులు
## -పలుమార్లు పిర్యాదు చేసిన పలితం శూన్యం



చెరువును తలపిస్తున్న కాలి స్థలంలోని డ్రైనేజీ నీళ్లు

పెద్దపల్లి,ఏప్రిల్ 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధి రంగంపల్లిలో గల 10 వార్డు లక్ష్మీ నగర్ లో మురికి నీరంతా సీసీ రోడ్లపై పారుతూ కంపు కొడుతోంది.పారిశుధ్యం అస్తవ్యస్తం కావడంతో దోమలు విపరీతంగా వృద్ధి చెంది వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదివరకు డ్రైనేజీ నీళ్ల వ్యవస్థపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. అయినప్పటికి డ్రైనేజీ నీళ్ల సమస్యను పరిష్కరించండంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని లక్ష్మి నగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీ నీళ్లు ఒకచోట చేసి చెరువుగా మారి సీసీ రోడ్డు పైకి రావడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సీసీ రోడ్డుపై డ్రైనేజీ నీళ్లు చేరడం వల్ల చుట్టుపక్కల నివాస స్థులు దుర్గందంతో అవస్తలుపడు తున్నారు. రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా వెంటనే డ్రైనేజీ నీళ్ల సమస్య పరిష్కరించి తమను ఆదుకోవాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.మున్సిపల్ అధికారులు వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపనట్లయితే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

# ప్రాణాలు పోతేనే స్పందిస్తారా

## -ఆర్ అండ్ బి అధికారులనిర్లక్ష్యం
## -కారు బోల్తా.. తప్పిన ప్రమాదం



మెట్ పల్లి ఏప్రిల్7 (ప్రజాకలం ప్రతినిధి): ప్రాణాలు పోతేనే స్పందిస్తారా అంటే అవును అన్నట్టే ఉంది ఆర్ అండ్ బి అధికారుల తీరు.. వివరాల్లోకి వెళితే మండలంలోని కోనరావుపేట, రామారావు పల్లె ను కలుపుతూ రెండు సంవత్సరాల క్రితం రోడ్డు వేయాలని కంకర పోయడం జరిగింది రెండు సంవత్సరాల నుండి పనులు నత్తనడకన నడుస్తున్న ఆర్ అండ్ బి అధికారులు సదరు కాంట్రాక్టర్ ను పనులు తొందరగా వేగవంతం చేయాలని అనకపోవడంతో గత రెండు సంవత్సరముల నుండి పనులు అలాగే ఉండిపోయాయి అయితే ఆదివారం రోజు సాయంత్రం నాలుగున్నర గంటల ప్రాంతంలో జగిత్యాల్ నుండి కోనరావుపేట వాళ్ల బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణం అవుతున్న సమయంలో రోడ్డు సరిగా లేకపోవడంతో కంకర జారి కారు బోల్తా పడింది అదృష్టవశాత్తు ఎవరికి గాయాలు కాలేదు కానీ కోనరావుపేట, రామారావు పల్లె ప్రజలు ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వల్లే పనులు నత్తనడకన నడుస్తున్నాయని ప్రాణాలు పోతేనే ఆర్ అండ్ బి అధికారులు స్పందిస్తారా అని ప్రశ్నిస్తున్నారు

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## -ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్,ఏప్రిల్ 07:(ప్రజా కలం ప్రతినిధి) పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.ఆదివారం పట్టణ కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ముస్లిం సోదరులకు ప్రతి ఏటా నిర్వహించే విధంగా ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,సుల్తానాబాద్ పట్టణ కౌన్సిలర్స్,అంతటి అన్నయ్య గౌడ్,మినుపాల ప్రకాష్ రావు,గాజుల రాజమల్లు,బిరుదు కృష్ణ,దామోదర రావు,అబ్బయ్య గౌడ్, శ్రీగిరి శ్రీనివాస్,చిలుక సతీష్,సంతోష్ రావు,మస్రత్,కలిమ్,రఫిక్, షాహీం, వెూబిన్,బాబా,ఫరిక్,అనిఫ్,కుమార్ కిషోర్,మైనారిటీ నాయకులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులుగా సిరాజుద్దీన్ మన్సూర్



జగిత్యాల ఏప్రిల్ 7 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి): నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు సిరాజుద్దీన్ మన్సూర్ నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం ఏఐసీసీ తెలంగాణ మైనారిటీ విభాగం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. ఈ సందర్భంగా సిరాజుద్దీన్ మన్సూర్ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ బరిలో ఉన్న తాటిపర్తి జీవన్ రెడ్డి గెలుపు కోసం అన్ని విధాలుగా మైనార్టీలను కలుపుకుని గెలుపు దేయంగా పనిచేస్తానన్నారు. నాపై నమ్మకంతో పెద్ద బాధ్యత అప్పగించినందుకు ఏఐసిసి,టిపిసిసి అధిష్టానానికి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన ఏఐసీసీ మైనార్టీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘురి, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ విభాగం ఇంచార్జ్ ఫర్హాన్ అజ్మీ , కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడుఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ , నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువాడి నర్సింగారావు,మాజీ మంత్రి షబ్బీర్ అలీ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, సునీల్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులను కలుపుకొని ఐక్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని మన్సూర్ పేర్కొన్నారు.

### కిరాణా షాప్ లోని కాలం చెల్లిన
# తినుబండారాల విక్రయం..

## -ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రిలో చేరిన ఓ వ్యక్తి..
## -బాధితునికి సర్ది చెప్పేందుకు వచ్చి ఆసుపత్రిలో ఓ వ్యక్తి హంగామా..




మెట్ పల్లి ఏప్రిల్ 7( ప్రజాకలం ప్రతినిధి): ఇబ్రహీంపట్నం మండలం లోని గోధూర్ గ్రామంలో గల ఓ కిరణా షాప్ లో ముత్యంపేట్ కు సంబంధించిన యువకులు తినే వస్తువులను ఖరీదు చేశారు. వారిలో ఒకరు ముందుగా ఆ కిరాణా షాప్ లో కొనుక్కున్న తినుబండారాలను తిన్నాడు. తిన్న కొద్దిసేపటికి అతనికి వాంతులు విరోచనాలు కావడంతో మెట్టుపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . కిరాణా షాపులో కొన్న తిను బండరాలను పరిశీలించారు. ప్యాకెట్ పై ఉన్న తేదీని చూసి షాక్ తిన్నారు. ఇది పూర్తిగా కాలం చెల్లినదని దీనివల్లనే అతనికి వాంతులు విరోచనాలు కలిగినాయని హాస్పిటల్లో చెప్పడంతో ఆ కిరాణా షాప్ యజమానిపై జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కు కంప్లైంట్ చేశామని వారు తెలిపారు. ఇలాంటి కాలం చెల్లిన తిను బండరాలను/ వస్తువులను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు కోరారు. ఈ విషయంపై తెలిసి తెలియని ఓ వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని వైద్య బృందాన్ని తప్పుపడుతూ వారిని,డాక్టర్లను నానా బూతులు తిడుతూ హాంగావూ చేశాడు. ఇదంతా జరుగుతున్న అక్కడున్నవారు ఎంత చెప్పినా అతను వినని పరిస్థితి ఏమైనా అంటే వాడెవడు వీడెవడు ఎమ్మెల్యే లు నా చుట్టం అంటూ అక్కడున్న వారిపై విరుచుకుపడుతూ కొద్దిసేపు ప్రభుత్వ ఆసుపత్రిలో హంగామ సృష్టించాడు. సమయానికి ఎవరు లేకపోవడంతో అతనికి సర్ది చెప్పి అక్కడున్న వాళ్లు ఇంటికి పంపించారు.కాలం చెల్లిన తినుబండరాలను అమ్ముతున్న దుకాణదారుడుపై చర్యలు తీసుకోవాలని, ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేయకపోవడం వల్ల ఇటువంటివి జరుగుతున్నాయి డివిజన్ ప్రజలు అంటున్నారు